# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

మంగళవారం, ఏప్రిల్ 08, 2025 | సంపుటి - 20 | సంచిక 186 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్



**కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో 2లో

# కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా



హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

హైదరాబాద్ :

సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు



## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

హైదరాబాద్ : భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. 2లో




## వాతావరణంలో మార్పులు..

### రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు!

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఉరుములు, మెరుపులతో కూడా వర్షాలు కురుస్తాయని సమాచారం. ఉపరితల ద్రోణి తూర్పు బీహార్ నుంచి ఈశాన్య జార?ండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకూ కొనసాగనుంది. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కూడా కురిసాయి. మహబూబ్‌నగర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాదు

- హెచ్‌సియూలో జింకలున్నాయనడం నిజం కాదు
- ఢిల్లీలో బండి సంజయ్ ఇంట్లో నెమళ్లున్నాయ్
- మీనాక్షి నటరాజన్ మంత్రులతో సమీక్ష చేయలేదు
- పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్ : రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం కల్ల అని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు 11 ఏళ్లలో ఏమి తెచ్చారో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు వైట్ పేపర్ రిలీజ్ చేయాలన్నారు. దీనిపై తాము చర్చకు సిద్ధమని ఆయన చెప్పారు. సచివాలయంలో కూర్చునే అధికారం అందరికీ ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మీనాక్షి నటరాజన్ మంత్రులతో సమీక్ష చేసింది అనడం అవాస్తవమని ఆయన చెప్పారు. హెచ్‌సియూలో జింకలు ఉన్నాయన్నది వాస్తవం కాదన్నారు. నెమళ్లు ఎక్కడైనా ఉండొచ్చన్నారు. ఢిల్లీలో బండి సంజయ్ ఇంట్లో కూడా నెమళ్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు పని చేస్తారన్నారు. గత ప్రభుత్వం హయాంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20 వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగిపోతే కిషన్ రెడ్డికి ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. 2లో

## విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ

- ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి
- పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం



2

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు.

# రాష్ట్రంలో పెరిగిన మద్యం అమ్మకాలు

- ఈసారి రూ.65 కోట్ల అధిక ఆదాయం
- 2024,-25 ఆర్థిక సంవత్సరానికి ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ.34,600 కోట్లు
- 531 లక్షల కేసుల బీర్లు, 369 లక్షల కేసుల మద్యం విక్రయాలు జరిపిన ఆబ్కారీ శాఖ



హైదరాబాద్ : గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగాయి. 2024,-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ.34,600 కోట్లు రాగా, గత సంవత్సరం (2023,-24) ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆదాయం రూ.34,535 కోట్లు వచ్చిందని ఎక్సైజ్ శాఖ తెలిపింది. ఇక, గతేడాది పోలిస్తే 2024-,25 సంవత్సరంలో రూ.65 కోట్ల ఆదాయం అధికంగా వచ్చింది. 2024,-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల రూపంలో ఎక్సైజ్ శాఖ రెవెన్యూ రూ.18,598.95 కోట్లు రాగా, వ్యాట్ రూపంలో రూ.15,999 కోట్లు వచ్చింది. మొత్తంగా 2024,-25 ఆర్థిక సంవత్సరంలో రూ.34,597.95 కోట్లు ఆదాయాన్ని ఆబ్కారీ శాఖ రాబట్టింది. గత సంవత్సరం కన్నా ఈసారి రూ.65 కోట్ల అధిక ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. 2023,-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల రూపంలో ఎక్సైజ్ శాఖ రెవెన్యూ రూ.17,653.88 కోట్లు రాగా, వ్యాట్ రూపంలో రూ.14,570.08 కోట్ల ఆదాయం వచ్చింది. 2024, -25 ఆర్థిక సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు.. 2023-, 24 సంవత్సరంలో 548 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా, 2024, -25 ఆర్థిక సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. 2లో



2

## తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్‌లకు కేంద్రం మద్దతు తెలుపాలి

- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం తెచ్చాం
- ఏడాదిలో 69 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్ మోడల్
- డెహ్రాడూన్ చింతన్ శివిర్‌లో మంత్రులు పొన్నం, సీతక్క

# దేశ వ్యాప్త కులగణన అత్యవసరం

- బడుగులకు కోటా పెరగాల్సిందే
- కార్పొరేట్ల కేంద్రీకృత పాలనతో అన్యాయం
- పాట్నా సదస్సులో కాంగ్రెస్ నేత రాహుల్

పాట్నా : అణగారిన వర్గాల సాధికారత, అభ్యున్నతే తమ పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. సోమవారం బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ సదస్సులో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో తప్పిదాలతో తమ పార్టీ చాలా వరకూ గుణపాఠాలు నేర్చుకుందన్నారు. సామాజిక , వర్గ ఆర్థిక విషయాల పరంగా బీహార్‌కు ప్రత్యేకత ఉంది. అణగారిన వర్గాలకు అక్కడ సర్వతోముఖాభివృద్ధి ద్వారా న్యాయం చేయడంలో విఫలం అయ్యామని , లోపం ఎక్కడ జరిగిందనేది బేరీజు వేసుకుంటామని లోక్‌సభలో విపక్ష నేత అయిన రాహుల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు నెలల ముందు ఇక్కడి పరిస్థితి నేపథ్యంలో రాహుల్ స్పందించారు. బీహార్‌లో ఆర్జేడీ, వామపక్షాల కూటమిగా కాంగ్రెస్ ఈ ఎన్నికలలో బలీయ అధికార పక్షం 2లో



# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్‌లకు కేంద్రం మద్దతు తెలుపాలి

హైదరాబాద్ : బిసి,ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్నీ ప్రారంభించిందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మొదటి ఏడాది రూ. 6 వేల కోట్లతో 4 లక్షల మందికి ఆర్థిక వృద్ధి సాధించడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేసి వారికి జీవనోపాధి కల్పిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం, సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా. వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్ లో రెండు రోజుల చింతన్ శివిర్ కార్యక్రమం సోమవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్ ,సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో పారదర్శకంగా కులగణన చేశామని బిసిలు 56 శాతం ఉన్నారని, వారికి రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో చట్టం చేశామని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపాలని కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రభుత్వం స్థాపించిందని, విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో 69 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, వివిధ కార్పొరేషన్ ల ద్వారా పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడానికి కళ్యాణ లక్ష్మి,విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ , గీతా కార్మికుల రక్షణకు సేఫ్టీ కిట్స్ , బిసి స్టడీ సర్కిల్ ల ద్వారా నిరుద్యోగ విద్యార్థులకు గ్రూప్స్ , బ్యాంక్ , డిఎస్‌సి శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలకు రైతులకు పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్‌టిసి ప్రయాణం అందిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలు ప్రారంభించిందన్నారు. రైతులకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ ,సన్న వడ్ల కు 500 బోనస్, పంట నష్టపరిహారం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, మహా లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెట్టుబడులకు రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు.

అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్ మోడల్ -: సీతక్క

అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలను వివరించారు. ఆయా వర్గాల సంక్షేమానికి కేంద్ర సహకారాన్ని మంత్రి అభ్యర్ధించారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృషిని గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమని అన్నారు. 30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదించినట్లు వెల్లడించారు. ఈ రెండు బిల్లులు సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశలో గొప్ప మైలు రాళ్లుగా నిలుస్తాయన్నారు. సంపన్నులు తినే సన్న బియ్యాన్ని ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా కోట్ల మంది ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.

# రాజస్థాన్‌లో భానుడి భగభగలు.. 1998 ఏప్రిల్ రికార్డు బద్దలు

రాజస్థాన్‌లో భానుడు భగ్గున మండుతున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ముఖ్యంగా జైసల్మేర్ , బర్మేర్ పట్టణాల్లో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రెండు మూడు రోజులు కూడా ఎండలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని జైపూర్ (%ఝఱజూబతీ%) లోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బర్మేర్‌లో అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 45.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని, సీజనల్ సగటు కంటే ఇది 6.8 డిగ్రీల సెల్సియస్ అధికమని చెప్పారు. బర్మేర్‌లో 1998 ఏప్రిల్ మొదటి వారంలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, ఈ ఏప్రిల్ తొలి వారంలో అంతకంటే 0.4 డిగ్రీలు ఎక్కువగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించారు. అయితే బర్మేర్‌లో పగటి ఉష్ణోగ్రతలు మాత్రమే కాకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా గత వారం రోజులుగా ఎక్కువగానే నమోదవుతున్నాయని వాతావరణ అధికారులు తెలిపారు. ఇవాళ 28.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, ఇది కూడా సగటు కంటే 6.4 డిగ్రీ సెల్సియస్ అధికమని చెప్పారు. జైసల్మేర్‌లో కూడా 45 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అన్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 21 నగరాల్లో 40 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలే రికార్డవుతున్నాయని చెప్పారు.

# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ

అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.


# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారామచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహొత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహొత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహొత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

# రాష్ట్రంలో పెరిగిన మద్యం అమ్మకాలు

గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో ఈసారి 3 శాతం బీర్ల అమ్మకాలు తగ్గాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది. గతంలో బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు బీర్ల సరఫరా నిలిపివేయడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గినట్టుగా ఎక్సైజ్ శాఖ తెలిపింది. 2023,-24లో 362 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరగ్గా, 2024-, 25లో 369 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరిగాయి. 2024-,25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సేల్స్ పెరగడం విశేషం. 2015,-16 అర్థిక సంవత్సరంలో రూ. 12,706 కోట్లు మద్యం ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతున్నాయి. 2015,-16 అర్థిక సంవత్సరంలో రూ. 12,706 కోట్లు మద్యం అమ్మకాలు జరగ్గా, 2016-,17 అర్థిక సంవత్సరంలో రూ. 14,184 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఇక, 2017,-18 అర్థిక సంవత్సరంలో రూ. 17,594 కోట్లు, 2018-,19 అర్థిక సంవత్సరంలో రూ. 20,859 కోట్లు, 2019-,20 అర్థిక సంవత్సరంలో రూ. 35,145 కోట్లు, 2020,-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 27,288 కోట్లు, 2021-,22 అర్థిక సంవత్సరంలో రూ. 30,783 కోట్లు, 2022,-23 అర్థిక సంవత్సరంలో రూ. 35,145 కోట్లు, 2023,-24లో ఆర్థిక సంవత్స రంలో రూ.34,535 కోట్లు, 2024,-25 ఆర్థిక సంవత్సరంలో రూ.34,600 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు వచ్చింది.

# దేశ వ్యాప్త కులగణన అత్యవసరం



ఎన్‌డిఎతో తలపడనుంది. సంవిధాన్ సురక్షా సమ్మేళన్ పేరిట రాజ్యాంగ పరిరక్షణ ఇతివృత్తంతో ఇక్కడ సదస్సు జరిగింది. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వపు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పాలనకు శ్రీకారం చుట్టిందని రాహుల్ విమర్శించారు. మొత్తం జనాభాలో కేవలం అయిదు శాతం ప్రాతినిధ్యం వహించే పట్టుమని 10 నుంచి 15 మంది మొత్తం కార్పొరేట్ వ్యవస్థను శాసిస్తున్నారని రాహుల్ స్పందించారు. బీహార్‌లో తాము సరైన విధంగా వ్యవహరించలేదని అంగీకరించే వ్యక్తులలో తాను మొదటివాడిని అని , ఇక్కడ తమ వ్యవహార శైలి ఉండాల్సిన రీతిలో లేదన్నారు. అయితే పొరపాట్లను చక్కదిద్దుకుని ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. తమ పార్టీ, మిత్రపక్షాలతో కలిసి ఇక్కడి ఎస్‌సిలు, ఎస్‌టిలు , ఒబిసిల, పూర్తిగా వెనుకబడ్డ వర్గాల , మైనార్టీల మేలుకు పాటుపడాల్సి ఉంటుందన్నారు. చాలా కాలం వరకూ బీహార్‌లో ప్రాబల్యం చాటుకున్న కాంగ్రెస్ 1990 నాటి మండల్ ఉద్యమంతో పూర్తిగా వెనుకబడింది. ఇతర పార్టీలతో పొత్తులతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇటీవలి కాలంలో తాము చర్యలు చేపట్టామని వివరించారు. అయితే ఇవి గణనీయం అయినవి కాకపోవచ్చు, కానీ కీలకమైనవే. జిల్లా స్థాయి కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఈ విషయంలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాం. అంతకు ముందు పలు డిసిసిలలో అగ్రవర్ణాల ఆధిపత్యం ఉండేది. అయితే ఇప్పుడు భిన్నంగా ఉంది. మూడింట రెండొంతుల డిసిసిలకు బడుగు బలహీన వర్గాల వారి నాయకత్వం వచ్చింది. సంస్థ లో సరైన మార్పులు చేర్పుల విషయంలో తమ పార్టీ అధ్యక్షులు ఖర్గే నుంచి, తన నుంచి వెలువడ్డ నిర్థిష్ట సూచనల మేరకు ఈ పరివర్తన జరిగిందన్నారు. బీహార్‌కు ఘన చరిత్ర ఉంది. స్వాతంత్రోద్యమ కాలం నుంచి కూడా ఇది మౌలిక రాజకీయ మార్పుల నేలగా నిలిచింది. ఈ కోణంలోనే బీహార్ పట్ల తమ పార్టీ ప్రాధాన్యత సాగుతుందన్నారు. మోడీ సర్కారు వైఖరి పూర్తిగా బిలియనీర్ల ప్రయోజనాల యావలోనే సాగుతుందని విమర్శించారు. దేశవ్యాప్త పరివర్తనకు బీహార్ నుంచే శ్రీకారం.. దేశవ్యాప్త మార్పునకు అవసరం అయిన పరిణామం బీహార్ నుంచే నెలకొంటుందని రాహుల్ స్పష్టం చేశారు. కొద్ది నెలలుగా రాహుల్ బీహార్ కేంద్రీకృతంగా పలు మార్లు పర్యటనలు జరిపారు, బెగుసరాయ్‌కు వెళ్లారు. వలసలు ఆపండి, ఉపాధి కల్పించండనే నినాదంతో ఆయన పర్యటన సాగింది. బీహార్‌లోని యువత ఇక్కడి నిరుద్యోగం , కరువు ఇతర సమస్యలపై స్పందించి చేపట్టిన పాదయాత్రలో రాహుల్ కూడా పాల్గొన్నారు. బెగుసరాయ్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేత కన్హయ్య కుమార్ నేత. ఇక్కడ బహిరంగ సభ జరగలేదు. అయితే వేలాది మంది యువజన కార్యకర్తలతో కలిసి రాహుల్ ఇక్కడ పాదయాత్రలో పాల్గొన్నారు. పలువురు టీ షర్టులు ధరించి యాత్రలో చేరారు, ఆ తరువాత పాట్నాలో జరిగిన సభలో రాహుల్ 40 నిమిషాల పాటు మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ తక్షణ అవసరం అని పిలుపు నిచ్చారు. రాజ్యాంగం కేవలం బుక్ కాదని, తరతరాలుగా అంతర్లీనంగా సాగే ప్రధాన ఇతివృత్తం అని తేల్చిచెప్పారు. సత్యానికి కట్టుబడని సావర్కర్ వంటి వారి నుంచి స్ఫూర్తి పొందిన పార్టీ బిజెపి అని, దీనికి మూలం ఆర్‌ఎస్‌ఎస్ అని విమర్శించారు. సత్యం విశ్వసించే నెహ్రూ గాంధీ వంటి వారి సిద్ధాంతాలకు భిన్నంగా వర్తమాన చరిత్రను బిజెపి నెలకొల్పుతోందని విమర్శించారు. లోక్‌సభలో అనుకున్న 400 సీట్లు తెచ్చుకుని ఉంటే మోడీ ఏకంగా రాజ్యాంగానికి ద్రోహం చేసేవారని, తిరగరాసేవారని , తక్కువ బలంతో ఇప్పుడు ఆయన ఆటలు సాగకుండా పొయ్యాయని తెలిపారు. దేశ వ్యాప్త కులగణన అత్యవసరం. అవలక్షణ నిర్ధారణకు ఎక్స్‌రే.. శరీరంలో ఎక్కడ అవలక్షణం ఉందనేది తేల్చుకోవడానికి ఎక్స్ రే అవసరం. అదే విధంగా కులగణనతో సామాజిక అన్యాయం గురించి తేటతెల్లం అవుతుంది. అయితే ఎక్కడ తమ తప్పుడు పనులు వెలుగులోకి వస్తాయో అనే భయంతో మోడీ ప్రభుత్వం కులగణనకు వ్యతిరేకంగా ఉందని, అట్టడుగు వర్గాల బలోపేతాన్ని వివిధ సాకులతో అడ్డుకొంటోందని విమర్శించారు. 50 శాతం పరిమితి అనే అడ్డంకులను తొలిగించుకోవల్సి ఉంటుంది. అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల కోటా పెరగాల్సి ఉంది. ఇదే విషయాన్ని తాను పార్లమెంట్‌లో ప్రధాని మోడీకి చెప్పానని, ధైర్యముంటే కోటా పరిధి పెంచాలని అప్పుడు తాము కూడా చేయాల్సింది చేస్తామని ప్రతిపాదించినట్లు వివరించారు. అయితే యధావిధిగా మోడీ నుంచి ఎటువంటి స్పందన లేదని తెలిపారు. తాను పాదయాత్రల దశల్లో పలువురు మెడికల్, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో మాట్లాడానని వారి సాధకబాధకాలు తెలుసుకున్నానని రాహుల్ వివరించారు. ప్రస్తుత వ్యవస్థ ప్రతిభకు, సమర్ధతకు పట్టం కట్టడం లేదని అనేక మంది చెప్పారని , వ్యవస్థలో మార్పు అనివార్యం అన్నారు. కేవలం అతి కొద్ది మంది గుప్పిట్లో వ్యవస్థ కేంద్రీకృతం అయి ఉంటే ఇక పరిపూర్ణ న్యాయం కుదురుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు... సమాజంలోని నిజస్వరూపాన్ని, అన్ని వర్గాల న్యాయాన్ని బేరీజు వేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు అభినందనీయం అని రాహుల్ ప్రశంసించారు. అక్కడ అణగారిన వర్గాల అభ్యున్నతికి సరైన విధంగా సాధికారతకు కులాల వారి సమగ్ర సర్వే నిర్వహించారని తెలిపారు. అవసరం అయిన వర్గాల సాధికారికత అత్యవసరం. ఇందుకు సరైన శాస్త్రీయ ప్రాతిపదిక ఉండాలి. ఈ దిశలోనే తెలంగాణలోని తమ ప్రభుత్వం సర్వే చేపట్టిందని ఆయన కితాబు ఇచ్చారు.

# రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాదు

10 వేల ఎకరాల భూములను కెసిఆర్, కెటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్‌రెడ్డి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డి ఒక్క ఛాన్స్ కావాలని ప్రాధేయప డుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క ఛాన్స్ అని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారని ఆయన ఆరోపించారు. కేంద్రమంత్రులు మెట్రో కోసం ఒక్క రూపాయి కూడా తెచ్చిన పాపాన పోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు సుఖపడితే కిషన్ రెడ్డికి నచ్చదని ఆయన అన్నారు. మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు కోరుకోరని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వస్తామని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు పగటి కలలు కంటున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురి అయినా, ఎన్ని కష్టాలు వచ్చినా కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

## మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# రజతోత్సవ సభకు కదం తొక్కుదాం

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ రజతోత్సవ సభను అడ్డుకునేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్-30 అమల్లోకి తీసుకువచ్చారని, ఎన్ని ఆంక్షలు విధించినా సభకు గులాబీ దళంతో కదం తొక్కుతామని, ఆంక్షలను వెంటనే వెనక్కి తీసుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించతలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పోస్టర్‌ను సోమవారం నకిరేకల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓ వైపు పార్టీ సమావేశాలు, మరో వైపు ప్రభుత్వ కార్యక్రమాలకు అనుమతి ఉండొచ్చు కానీ, బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మాత్రం అనుమతి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను అడ్డుకునేందుకు నెలరోజుల పాటు ర్యాలీలు, సభలు, ఊరేగింపులను నిషేధిస్తున్నట్లు వరంగల్ సీపీ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో లాఠీదెబ్బలు తినని రంగమేదైనా ఉన్నదా?అని, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తల, న్యాయం కోసం ప్రశ్నించిన ప్రతి సామాన్యుడిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేసులు పెడుతుందని విమర్శించారు. ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై సందర్భం లేకుండా కేసులు పెట్టి కక్ష సాధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాసభ విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సింగపూర్ సంస్థలతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం

### కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టా

### సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమావేశం



హైదరాబాద్: సోలార్ పవర్, రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ పునర్జీవం, విద్య తదితర అంశాలు ప్రభుత్వ ప్రాధాన్యతలని సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని ఈ విషయంలో డిప్యూటీ సిఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు. గ్రీన్ ఎనర్జీ , రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సిఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సిఎం తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండరడ్స్‌తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి ఆయన వివరించారు. మొదటి దశలో నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని డిప్యూటీ సిఎం భట్టి వివరించారు. తెలంగాణలో అధికంగా పట్టణాలు ఉన్నాయని, పట్టణాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సిఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బద్లాపూర్ నిందితుడి ఎన్‌కౌంటర్ కేసు

### బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు

ముంబై : గత ఏడాది సెప్టెంబర్‌లో మహారాష్ట్ర లోని ఠాణె జిల్లా బద్లాపూర్ లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన సంఘటన సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల్లోనే పోలీసుల కాల్పుల్లో నిందితుడు మృతి చెందాడు. ఎదురు కాల్పుల కేసుపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కాల్పుల్లో పాల్గొన్న ఐదుగురు పోలీసులపై కేసు నమోదు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేసును దర్యాప్తు చేయడానికి సిట్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రస్తుత ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరగా అందుకు కోర్టు నిరాకరించింది. కేసులో సదరు పోలీసులపై ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పు పట్టింది. ఇటువంటి చర్యలు రాష్ట్ర చట్టబద్ధతను, నేర న్యాయ వ్యవస్థపై సామాన్యుల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని వ్యాఖ్యానించింది. నిందితుడి మృతి వెనుక ఉన్న కుట్రను సిట్ వెలికి తీస్తుందని నమ్ముతున్నట్టు తెలిపింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు చట్ట నిబంధనలకు కట్టుబడి దర్యాప్తు జరిగేలా చర్యలు తీసుకోవడం పోలీసుల విధి అని పేర్కొంది. అయితే ఈ కేసును రాష్ట్ర సిఐడీ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, విస్తృత దర్యాప్తుకు అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసిందని ప్రభుత్వం తరఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలియజేశారు. సీఐడీ దర్యాప్తు ముగిసిన తర్వాత సంబంధిత కోర్టుకు నివేదికను సమర్పిస్తాయని అన్నారు. బద్లాపూర్ పాఠశాలలో చోటు చేసుకున్న అత్యాచార సంఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతున్న సమయంలో నిందితుడు అక్షయ్ శిండే (23)పై అతడి మొదటి భార్య పెట్టిన కేసులో ప్రశ్నించేందుకు తలోజా జైలుకు వెళ్లామని పోలీసులు చెప్పారు. , అక్కడి నుంచి నిందితుడిని కారులో తీసుకొని బద్లాపూర్ కు బయలుదేరగా ముంబ్రా బైపాస్‌కు చేరుకున్న సమయంలో కారులో ఉన్న పోలీస్ అధికారి తుపాకీని లాక్కొన్న అక్షయ్ వారిపై కాల్పులకు తెగబడ్డాడని వివరించారు. దీంతో ఆత్మరక్షణ కోసం ఓ పోలీస్ అధికారి నిందితుడిపై కాల్పులు జరిపినట్టు అప్పట్లో పోలీసులు ప్రకటించారు. అనంతరం జరిగిన మెజిస్ట్రేట్ విచారణలో పోలీసుల కస్టడీలో నిందితుడు మరణించినందున అతడి మరణానికి వారిని బాధ్యులుగా నిర్ధారించారు.

# అమరావతిని గ్లోబల్ మెడికల్ కేంద్రంగా మార్చాలి: చంద్రబాబు

అమరావతి: ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా..ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిని గ్లోబల్ మెడికల్ కేంద్రంగా మార్చాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్పిడి సర్వే 2.0 జరిగిందని, ఇప్పుడు 3.0 జరుగుతోందని చెప్పారు. 8 లక్షల మంది బిపి, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదని, షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తుందని అన్నారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తుందని, మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ.. ఆడవాళ్లకు ఎక్కువని తెలియజేశారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నారని అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందని, వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని వెల్లడించారు. ఆడవాళ్లలో గుండె సంబంధిత వ్యాధులు తక్కువని, లివర్ వ్యాధులు పురుషుల్లో ఎక్కువ.. అందుకు కారణం లిక్కర్ అని తెలిపారు. ఎపిలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పారు. వైద్యారోగ్య శాఖలో పలు ప్రయోగాలు చేస్తున్నామని, 19, 264 కోట్లు వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని, అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.



# దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర జరుగుతోంది


### ఐక్య పోరాటాలతో ఎదుర్కోవాలి : ఎంఎల్‌సి కోదండరాం




హైదరాబాద్ : పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన కేవలం నియోజకవర్గాల సరిహద్దులు మార్చడమే కాదు, దేశ రాజకీయ భవిష్యత్తును రూపుదిద్దే కీలక ఘట్టమని తెలంగాణ జనసమితి అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొ. కోదండరాం అన్నారు. బిజెపి ప్రభుత్వం తెస్తున్న పునర్విభజన దక్షిణాది రాష్ట్రాల ప్రజాస్వామిక ప్రాతినిధ్యాన్ని నెమ్మదిగా తగ్గించాలనే కుట్ర అని ఆయనన్నారు. ఇందుకు రాజకీయ శక్తులు ఎంతో సూటిగా పనిచేస్తున్నాయని. దీనిని ఎదుర్కొనాలంటే ప్రజలు, రాజకీయ పార్టీలు, విద్యావంతులు, సమాజ బలగాలు అన్ని కలసి పోరాటం చేయాలని కోదండరాం పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో 'పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన, %-% దక్షిణ భారత భవిష్యత్తు' అనే అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్ జరిగింది. ఎంఎల్‌సి కోదండారం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు పాల్గొని బిజెపి తెస్తున్న పార్లమెంటరీ పునర్విభజనపై ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ డా. తిరుమావళవన్ మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన అనేది దేశానికి అతి ముఖ్యమైందని అన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ హితం కొరకు జనాభా నియంత్రణనను పకడ్బందీగా అమలుచేసిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది ఒక శాపంగా మారుతుందన్నారు. మోడీ ప్రభుత్వం పునర్విభజన పేరుతో ఉత్తరాది రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల లోక్ సభ సీట్లను భారీగా పెంచాలని కుట్రలు చేస్తుందని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుందని అన్నారు. హిందూమతం ఒక వ్యక్తిగత విశ్వాసమైతే, హిందూత్వవాదం మాత్రం ఆర్ఎస్ఎస్ రాజకీయ ఐడియాలజీ అని, బిజెపి దానిని ప్రయోజనంగా మార్చుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు, ఆదివాసులు, ముస్లింల ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలను విభజన చేసి, అశాస్త్రీయంగా వాటి సరిహద్దులను కూడా మార్చడానికి కుట్రలు చేయబోతుందని ఆరోపించారు. అందుకే దక్షిణాది రాష్ట్రాలు పునర్విభజన పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమిళనాడు విల్లుపురం ఎంపీ డి. రవి కుమార్ మాట్లాడుతూ పునర్విభజనను కేంద్ర ప్రభుత్వం ఒక ఆయుధంగా ఉపయోగించాలని చూస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావాలని తీవ్రంగా ప్రయత్నం చేసిందని, ఇది సాధ్యం అయ్యే పరిస్థితి లేనందున పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనే కుట్రలకు తెర తీశారన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి అంతిమ లక్ష్యం దేశాన్ని హిందూ రాష్ట్రంగా ప్రకటించడమని అన్నారు. దీనికి పార్లమెంటులో 2/3 మెజారిటీ అవసరమని, బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరాది, హిందీ బెల్టు రాష్ట్రాలలో సీట్లను పెంచేలా పునర్విభజనకు ప్లాన్ చేయబోతుందన్నారు. అందుకే ఈ పునర్విభజనను మనం తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. దీని కోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజలందరూ ఏకతాటిమీదికి వచ్చి పోరాటం చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐ (ఎం.ఎల్.) న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు కె.గోవర్ధన్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి అద్దంకి దయాకర్, టిజెఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, అంబటి శ్రీనివాస్, నాయకులు దర్మార్జున్, బైరి రమేష్, పల్లె వినయ్, నిజ్జన రమేష్, ఆషప్ప, నర్సయ్య, సలీం పాషా, అరుణ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు కె. రామచంద్ర మూర్తి , ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన డా. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ వ్యవహారాలను క్రిమినల్ కేసులుగా మారుస్తున్నారు

### యుపిలో చట్టబద్ధపాలన స్తంభించింది.. సుప్రీం కోర్టు ఆక్షేపణ



న్యూఢిల్లీ : 'ఉత్తర ప్రదేశ్‌లో చట్టబద్ధ పాలన పూర్తిగా స్తంభించింది' అని సుప్రీం కోర్టు సోమవారం విమర్శించింది. సివిల్ కేసుల్లో రాష్ట్ర పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లు తమ దృష్టికి వచ్చిన తరువాత కోర్టు ఆ వ్యాఖ్య చేసింది. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చట్టాన్ని ఎందుకు తీసుకువచ్చారో వివరిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయవలసిందిగా యుపి పోలీస్ డైరెక్టర్‌జనరల్ (డిజిపి), గౌతమ్ బుద్ నగర్ జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. 'ఉత్తర ప్రదేశ్‌లో చట్ట పరిపాలన పూర్తిగా స్తంభించింది. సివిల్ వ్యవహారాన్ని క్రిమినల్ కేసుగా మార్చడం ఆమోదయోగ్యం కాదు' అని సిజెఐ అన్నారు. సివిల్ వివాదాలు పరిష్కారం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయని ఒక న్యాయవాది అన్నప్పుడు బెంచ్ ఆగ్రహించింది. 'యుపిలో జరుగుతోంది తప్పు. ప్రతి రోజు సివిల్ దావాలను క్రిమినల్ కేసులుగా మారుస్తున్నారు. అది అసంబద్ధం. కేవలం డబ్బు ఇవ్వకపోవడాన్ని ఒక నేరంగా మార్చజాలరు' అని సిజెఐ అన్నారు. 'ఐఒ (దర్యాప్తు అధికారి)ని సాక్షి బాక్స్‌లోకి రావలసిందని ఆదేశించగలం. ఐఒను సాక్షి బాక్స్‌లో నిల్చుని క్రిమినల్ కేసును వివరించమనండి%డ% మీరు చార్జిషీట్లు దాఖలు చేసే విధం ఇది కాదు' అని సిజెఐ పేర్కొన్నారు. 'ఐఒను గుణపాఠం నేర్చుకోనివ్వండి' అని ఆయన అన్నారు. 'సివిల్ కేసులు ఎక్కువ వ్యవధి తీసుకుంటాయనే కారణంగా మీరు ఒక ఎఫ్ఐఆర్ దాఖలు చేసి క్రిమినల్ చట్టాన్ని అమలులోకి తెస్తారా' అని కూడా బెంచ్ అడిగింది. దిగువ కోర్టులో సాక్షి బాక్స్‌లో నిల్చొని, ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదును సమర్థించాలని నోయిడా సెక్టార్ 39కు సంబంధించిన పోలీస్ స్టేషన్ ఐఒను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. తమపై దాఖలుచేసిన క్రిమినల్ కేసు రద్దుకు నిరాకరించిన అలహాబాద్ హైకోర్టుపై న్యాయవాది చాంద్ ఖురేషి ద్వారా దాఖలైన నిందితులు దేబు సింగ్, దీపక్ సింగ్ పిటిషన్‌ను బెంచ్ విచారిస్తోంది. నోయిడాలోని ఒక దిగువ కోర్టులో పిటిషనర్లపై క్రిమినల్ కేసు విచారణను సర్వోన్నత న్యాయస్థానం నిలుపుదల చేసింది. అయితే, వారిపై గల చెక్ బౌన్స్ కేసు కొనసాగుతుందని బెంచ్ స్పష్టం చేసింది. ఐపిసి సెక్షన్ 406 (నమ్మక ద్రోహం), 506 (నేరపూరిత బెదరింపు), 120బి (క్రిమినల్ కుట్ర) కింద నోయిడాలో ఆ ఇద్దరిపై ఒక ఎఫ్ఐఆర్ దాఖలైంది.

# వక్ఫ్ చట్టంపై సుప్రీంలో లా బోర్డు పిటిషన్

### అత్యవసర విచారణపై పరిశీలన

న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం 2025కు వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ సవరణల రాజ్యాంగ బద్ధతను బోర్డు సోమవారం సవాలు చేసింది. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం , రాష్ట్రపతి ఆమోదం , చట్టం అయిన నేపథ్యంలో ఈ విషయం ఇప్పుడు కోర్టు వ్యాజ్యానికి దారితీసింది. పర్సనల్ లాబోర్డు పిటిషన్‌ను అత్యవసర ప్రాతిపదికన విచారించేందుకు అన్ని విషయాలు పరిశీలిస్తామని ఉదయం ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది. జమాయిత్ ఉలామా ఇ హింద్, మజ్లిస్ నేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసి , కాంగ్రెస్ ఎంపి మెహమ్మద్ జావెద్, ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ ఇతరుల పిటిషన్లు కూడా ధర్మాసనం పరిశీలనకు వచ్చాయి. తాము సవరణ బిల్లును సవాలు చేసిన విషయాన్ని ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధి ఎస్‌క్యూఆర్ ఇల్యాస్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. చేపట్టిన సవరణలు రాజ్యాంగ వ్యతిరేకం, ఏకపక్షం, ఓ వర్గం అభిప్రాయాలను పట్టించుకోకుండా ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగపు ఆర్టికల్ 25, 26 ల పరిధిలో సంక్రమించే ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా మొత్తం వక్ఫ్ నిర్వహణను తమ చెప్పుచేతల్లోకి తెచ్చుకునే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరించిందని తెలిపారు. ఈ క్రమంలోనే ముస్లిం మైనార్టీలను వారి సొంత మత పరమైన ధార్మిక విషయాలలో కూడా దూరం పెట్టేలా చేశారని విమర్శించారు. ముస్లిం వర్గాలు తమ మత స్వేచ్ఛను నిర్వహించుకునేవీలు లేకుండా చేసేశారని స్పందించారు.సవరణల విషయాలో ముస్లిం లా బోర్డు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు, మతపరమైన సంస్థల హక్కులను కాలరాచేలా సవరణలు చేశారని తెలిపారు. పలు మత వర్గాలకు ఉండే నియంత్రణను ముస్లిం వక్ఫ్‌కు నిరాకరించినట్లు అయిందని ముస్లిం లా బోర్డు స్పందించింది.

# తెలంగాణ యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం: శ్రీధర్ బాబు



హైదరాబాద్: పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌ఐసీ)లో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం యూనివర్సిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారని అన్నారు. పరిశ్రమలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోర్సు పూర్తయ్యే నాటికి అభ్యర్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, స్కిల్ యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, ఓఎస్డీ చమాన్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్'లో సమంత రీఎంట్రీ.. 'శుభం' అంటూ పోస్ట్

హీరోయిన్ సమంత కొంతకాలం క్రితం తన 'ఎక్స్'ఖాతాని తొలగించారు. అయితే సమంత మళ్లీ ఎక్స్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం వెండితెరకు దూరంగా ఉంటున్నారు. హీరోయిన్ పాత్రను పక్కన పెట్టిన ఆమె.. నిర్మాతగా ఇండస్ట్రీలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే బ్యానర్‌పై ఆమె సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్‌లో మొదట రానున్న సినిమా 'శుభం'. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ని ఆమె ఎక్స్‌లో తొలి పోస్ట్‌గా పెట్టారు. 'పెద్ద కలలతో.. మా చిన్న ప్రేమను మీకు అందిస్తున్నాం' అంటూ సమంత ఈ పోస్ట్‌కి క్యాప్షన్ పెట్టారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తానరని, ఇది నిజంగా తనకు ఎంతో ప్రత్యేకమైందని.. ఇదో గొప్ప ప్రారంభమని సమంత పేర్కొన్నారు. సమంత ఎక్స్‌లో రీ ఎంట్రీ ఇవ్వడంపై ఆమె అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమంత చివరిగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషీ' సినిమాలో కనిపించారు. ఇక ఆమె తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమాకి కూడా సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

# సంపాదకీయం

## రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ



### పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం

### వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా.. పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

## మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్7(ఆర్ఎన్ఎ):యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్

హైదరాబాద్ : కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## యువతిపై అత్యాచారయత్నం

### ప్రతిఘటించి తప్పించుకున్న యువతి

హైదరాబాద్ : నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

## ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం

కోదాడ : ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు.ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో శరీరానికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు.

## గిరిధరుని అరుదైన గురుదక్షిణ

శుకయోగి పరీక్షిత్తుతో%ౌ% రాజా! యయాతి శాపం వలన యాదవ వీరులకు రాజపీఠం ఆమోద యోగ్యం కాదు. కాన, దామోదరుడు, సత్యావధానుడు- సత్యవ్రతుడు, దాన శీలుడు, మాననీయుడు- గౌరవార్హుడు, కానివాని (శత్రువు)కి భయంకరుడు, పుత్రుడైన కంసునిచే కారాగృహంలో బంధింపబడి, ఆపై వాని మృతి వలన అతి దీనుడై ఉన్న వృద్ధుడైన ఉగ్రసేనునితో ప్రేమ మీరగ ఇలా విన్నవించాడు.. తాతా! ఈ భూమికి నీవే అధిపతిగా ఉండు. నీ కనుసన్నలలో మేము నిన్ను సేవిస్తూ ఉంటాము. దేవతలే నీకు కప్పం చెల్లిస్తారు. ఇక ఇతర రాజులు నరపతివైన నీకు తప్పక తలలు వంచుతారని వేరుగా చెప్పడమెందుకు? ఇట్లు పలికి, యాదవులకు ఏడుగడ (తల్లి, తండ్రి, గురువు, దైవము, పురుషుడు, విద్య, దాత అనే ఏడు విధాల రక్షకుడు) అయిన మాయా మానుష విగ్రహుడు మాధవుడు ఉగ్రసేనుని వేడుకతో సముదగ్ర (విశాలమూ, శత్రు భయంకరమూ)మైన మధురా రాజ్యానికి రేడు (రాజు) గావించాడు. అటు పిమ్మట, కపట సంసారియైన కంసారి కృష్ణుడు, పూర్వం హింసకు మారుపేరైన కంసుని భయము కతన (వలన) ఇతర దేశాలలో వెతలు- అగచాట్లు (శ్రమలు) పడుతున్న తన జ్ఞాతులూ, చుట్టాలూ అయిన యాదవులు, వృష్ణులూ, భోజులు, మధువులు, దశార్హులు, కుకురులు, అంధకులు ఆదిగాగల వారినందరినీ మెప్పించి, ఆదరంతో మధురకు రప్పించాడు. వారి చిత్తాలు మనసులు సంతసించే విధంగా వారికి విత్తాలు ధనాదులు ఇప్పించి, నివాసానికి గృహాలు కల్పించాడు. శుకుడు రాజా! కరుణ రసంతో నిండిన మధుసూదనుని మృదు మధురాలైన కృపా కటాక్ష వీక్షణాలతో మనసులోని భీతి తొలగిపోగా, వారూ, మధురా నగర ప్రజలు పరస్పర ప్రీతి అనురాగపూర్వక సరస సంభాషణలతో కలసి మెలసి జీవింపసాగారు. అనంతరం, రామన్నతో కూడి వెన్నుడు గోవిందుడు, తమను కన్న బిడ్డల కంటె మిన్న (అధికం)గా పెంచి పోషించిన నందుని వస్త్ర, ఆభరణాలతో సత్కరించి, కౌగిలించుకొని మన్ననతో వ్రేపల్లెకు సాగనంపాడు. ఖిన్నుడైన నందుడు వాత్సల్యంతో విలవిల్లాడుతూ, కన్నీరు పెట్టుకొని గొల్లపెద్దలతో కలసి వెళ్లలేక వెళ్లలేక కుళ్లుతూ కుమిలిపోతూ వ్రేపల్లెకు వెళ్లిపోయాడు.



ఆధ్యాత్మికం

# భారీ గోడౌన్‌ల నిర్మాణం యంత్రం..

**- ఇలాంటి నిర్మాణాలు జరుగుతుంటే కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు - దేవరయంజాలు భూములు అన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నేనా - చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఆర్ఐ రాఘవ్**





**శామీర్ పేట, ఏప్రిల్ 06 (ది క్రైమ్ న్యూస్):** భారీ గోడౌన్ నిర్మాణాలు జరుగుతున్న కనీసం అటువైపు చూడని సంబంధిత అధికారులు శామీర్ పేట మండలం తుంకుంట మున్సిపాలిటీ దేవాలయం పరిధిలో భారీ ఎత్తున నిర్మాణాలు చేపడుతుంటే కనీసం వాటికి సంబంధించిన పత్రాలుగాని, ఇలాంటిభూములనిఏఅధికారికూడాపరిశీలించకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తున్నాయి. నిరుపేదలు సిమెంటు, ఇటుక ఇంటి ముంగట వస్తేనే గద్దర్ల వాలే అధికారులు భారీ ఎత్తున నిర్మాణాలు జరుపుతుంటే పట్టించుకోకపోవడం వెనక కారణం ఏంటి.. ఎండోమెంట్ భూములు ఏమయ్యాయో..ఎండోమెంట్ అధికారులు అటువైపు కూడా తొంగి చూడరా.. మున్సిపల్ అధికారులు కనీసమైన కనిపెట్టరా.. రెవెన్యూ అధికారులకు ఎలాంటి సంబంధం ఉండదా..? ఇలాంటి అవకాశాన్ని తీసుకొని లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించకుండా వ్యవహరిస్తున్న ఇలాంటి నిర్మాణాలకు కనీసం జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సంబంధిత అధికారుల పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు వేడుకుంటున్నారు. శామీర్ పేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవ్‌కు తెలియజేయడంతో అలాంటి నిర్మాణాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

# జోరుగా అక్రమ ఇసుక రవాణా

**- నిబంధనలు ఉల్లంఘించి సొమ్ము చేసుకుంటున్నారు**

**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దళారులు**



**ధర్మారం,ఎప్రిల్,7 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా సాగుతుంది.జిల్లా కలెక్టర్ పెద ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఇసుక సరఫరా అయ్యే విధంగా అనుమతులు జారీ చేశారు. అదే సాకుతో దళారులు ఇసుకను అడ్డదారిలో తరలించి కుప్పలు కుప్పలుగా ఏర్పాటు చేసుకొని మల్లాపూర్ ఎక్స్ రోడ్డు నుండి అక్రమ రవాణా చేస్తూ ఇతర మండలాలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి కన్నం పెడుతున్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్న ఇసుక రవాణాను అరికట్టలేక పోతున్నారని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ధర్మారం మండల తాసిల్దార్ ఎం.డి వకీల్ నర్సింగాపూర్ గ్రామ శివారులో రెండు ట్రాక్టర్ల ఇసుక కుప్ప ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై ఇకనుండి కఠిన చర్యలు ఉంటాయి అన్నారు

# నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలు నడిపితే చర్యలు తప్పవు

**- ఎంఈఓ హెలెన్ డారతి**





**లక్షెట్టిపేట, ఏప్రిల్07, ( క్రైమ్ న్యూస్ ):** నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలు నడిపితే చర్యలు తప్పవు అని ఎంఈఓ హెలెన్ డారతి అన్నారు. సోమవారం పట్టణంలోని బ్రిలియంట్ మోడల్ హై స్కూల్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని సమాచారంతో స్థానిక ఎంఈఓ హెలెన్ డారతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హెలెన్ డారతి మాట్లాడుతూ.... వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నేల 15 నుంచి అన్ని పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించారు. కానీ పట్టణంలోని బ్రిలియంట్ మోడల్ హై స్కూల్ ప్రైవేటు పాఠశాల యజమాన్యం జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులకు విరుద్ధంగా యధావిధిగా విద్యార్థులకు రెండు పూటల బడిని నిర్వహించవద్దన పాఠశాల సిబ్బంది హెచ్చరించారు. ఇలాంటివి పునరావృతం అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా ఏ పాఠశాలను నడుస్తున్న చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందిని పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు.

# క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**◆ స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు మొదటి విజేతగా పెద్దపల్లి పోలీస్ టీం వారికి మొదటి బహుమతి ? 50,000 /- రూపాయలు,ట్రోఫీ, రెండో బహుమతిగా వెటర్నరీ డాక్టర్స్ టీం వారికి ? 25,000 /- ట్రోఫీని అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, లైఫ్ లో బిజీగా ఉండే ఉద్యోగులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు. ఉద్యోగ విధి నిర్వహణకు ఆటంకం కలగకుండా నాలుగు ఆదివారాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. 10 సంవత్సరాలకు ఒక ట్రెండ్ చేంజ్ అవుతుందని, ప్రస్తుతం బ్యాట్స్ మెన్ కు అనుకూలంగా మారిందని తెలిపారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని రన్నర్ అప్ గా నిలిచిన అగ్రి వెటర్నరీ టీం రాబోయే పోటీలలో విన్నర్ అఫ్ గా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. పోలీసులు ఉద్యోగరీత్యా ఫిట్నెస్ గా ఉంటారని, వారు విన్నర్ అప్ గా నిలవడంలో ఆశ్చర్యమేమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ ఆదికారి ఆదిరెడ్డి, ఎడిఎ శ్రీనాథ్, ఐఎమ్ఎ అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్,కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రధాన రహదారిని రెండు వరుసల రోడ్డుగా, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి...

**● ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌తో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 7(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థకు ముఖ ద్వారం , పట్టణ ప్రారంభ ప్రాంత కాలనీ 8వ డివిజన్ అల్గునూరు, శ్రీ వెంకటేశ్వర కాలనీ, కరీంనగర్- హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం, అనేక ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్న ముఖ్యమైన ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందని, 40 సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని , ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని , ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ తో పాటు, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఉన్నాయని తెలిపారు. తమ ప్రాంతంతోపాటు ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి ప్రధాన రహదారి వెంటే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్ , మానసిక వికలాంగుల పాఠశాల , బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ రామ సాయి దేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి , అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండడంతో అనునిత్యం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉంటారని తెలిపారు. కానీ కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి , రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు.ముఖ్యమైన ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రధానంగా తమ కాలనీ తో పాటు అనుబంధంగా ఉన్న అనేక ప్రాంతాలకు ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి రహదారి అభివృద్ధి పై దృష్టి సారించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.



# ఏప్రిల్ 15న కామ్రేడ్ పాపన్న స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

**- తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏపూరి వీరభద్రం**

**మహబూబాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే.ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పూర్ణ, వెంకటేశ్వర, విజయలక్ష్మి, క్లాసిక్, వాసవి టైల్స్ ఫ్యాక్టరీలలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. కామ్రేడ్ పాషన్న నిజాయితీగా కార్మిక వర్గ పక్షపాతిగా కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారని అన్నారు.పెంకు పరిశ్రమ కార్మికులకు చట్టబద్ధ వేతనాలు, పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ సాధించి పెట్టారని అన్నారు.కామ్రేడ్ పాషన్న ది24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ పాషన్న స్మారకార్థం మైబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు, ప్రజల సహకారాలతో 55 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించుకొని ఏప్రిల్ 15న ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు.పెంకు కార్మికుల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ పాషన్నకు ఘనంగా నివాళులు అర్పించేందుకు కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.కమాన్ పూర్ మండలానికి చెందిన కల్వల జయ్య తనకు కాగజ్ నగర్ లో ఉన్న రేషన్ కార్డు ను కమాన్ పూర్ మార్చాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సి హెచ్. శ్రీమన్ నారాయణ ఎల్ఆర్ఎస్‌లో మా తండ్రి పేరు మీద ఉన్న స్థలం క్రమ బద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోగా నిషేధిత స్థలం అని వస్తుందని, మా స్థలం ఉన్న ప్రాంతంలో చుట్టూ ఇండ్లు భవనాలు ఉన్నాయని, తమకు క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని పట్టణానికి చెందిన జి.ఆర్. ప్రసాద్ 49వ డివిజన్ లో రోడ్డును ఆక్రమిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనరులు కొల్లగొడుతున్నా ఇటుక బట్టీల యాజమాన్యం

- అడ్డగోలుగా ఇటుక బట్టీల వ్యవహారం
- పట్టించుకోని అధికారులు
- రహదారి అనుకొనే బట్టీలు
- దుమ్ముతో కమ్మేసి వాహనాలకి ఇబ్బందులు
- సింగరేణిలో దొరికే బొగ్గు ఇటుక బట్టిలో ప్రత్యేక్షం







**ఎండపల్లి, ఏప్రిల్ 07(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో పలుచోట్ల అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు, సిమెంట్ ఇటుక తయారీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. మండలంలోని గుల్లకోట, అంబారిపేట, రాజారాంపల్లి గ్రామాలలో భట్టీలు ఉన్నాయి. సాగు భూములలో నిర్వహిస్తుండడంతో చుట్టూ ఉన్న పంట పొలాలపై ప్రభావం చూపుతోందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూముల్లోనే అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీల వ్యాపారం కొందరికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుండగా దీనినే ఆసరా చేసుకున్న నిర్వాహకులు ప్రకృతి వనరులను దెబ్బతీస్తున్నారు. వీటిని నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంతో వ్యాపారం విస్తృతం చేస్తున్నారు. ఇటీవలి వివిధ రకాల నిర్మాణ పనులు జోరుగా సాగుతూ ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. అనుమతులు లేకపోయినా వాటిని దర్జాగా కొనసాగిస్తున్నారు. కలప, మట్టి ,నీరు , విద్యుత్తు అక్రమంగా వినియోగిస్తూ ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెడుతున్నారు. నిబంధనల ప్రకారం సంబంధిత పంచాయతీ, గనులు, విద్యుత్ శాఖల నుంచి అనుమతులు తీసుకొని బట్టీలు ఏర్పాటు చేయాలి. ఇవేమీ లేకుండానే రోజుకోచోట పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇటుక బట్టీలలో పనిచేసే వారి పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కూలీలుగా చేరుతున్న వారికి నిర్వాహకులు సౌకర్యాలు కనిపించడం లేదని వాపోతున్నారు .గ్రామాలకు దూరంగా బట్టీలు ఉండడంతో అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యం బారిన పడితే వైద్యం సదుపాయం లేక కిలోమీటర్ల మేరకు నడవాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి.

**బట్టీల నిబంధనలు ఇవి:** – పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం ఇటికబట్టి నిర్వహణకు పర్యావరణ అనుమతి తప్పనిసరి.

– భూమి వ్యవహారాలకు సంబంధించి స్థానిక పంచాయతీ, రెవెన్యూ అనుమతులు తీసుకోవాలి.

– కాలుష్య నియంత్రణ మండలిల అనుమతులు ఉండాలి.

– ఇటుక తయారీకి అవసరమయ్యే ఇసుక కోసం రెవెన్యూ అధికారుల అనుమతులు తప్పనిసరి.

– పనిచేసే కార్మికుల పిల్లలతో పనులు చేయించకూడదు పాఠశాలల్లో చేర్పించాలి.

– అగ్ని ప్రమాద నియంత్రణకు ఫైర్ సేఫ్టీ దృవపత్రం తీసుకోవాలి.

మట్టి సేకరణకు మండల వ్యాప్తంగా ఎలాంటి ఇటుక బట్టీల నిర్వాహకులు ఎలాంటి అనుమతులు తీసుకోలేదాని ఉన్నత అధికారుల వివరణలో వెల్లడించారు. ఎండపల్లి మండలంలో నిర్వహిస్తున్న బట్టిల గురించి మండల అధికారులను వివరణ కోరగా ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

# మధ్యాహ్న భోజన పాత్రల బరువు విద్యార్థులు మోయాల్సిందేనా

## - ఉపాధ్యాయులు రాజులైతే విద్యార్థులు బానిసలు అవుతున్నారు - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలురులో విద్యార్థులు నిత్యం మధ్యాహ్న భోజనానికి వంటలు చేసిన బరువైన వంట పాత్రలను మోస్తూ ఉన్నారు. అంతేకాకుండా విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట సామాగ్రి పాత్రలు ట్రాలీ ఆటోలో రాగా ఉపాధ్యాయులు విద్యార్థులచే ఆ పాత్రలను మోయించడం వంటి దృశ్యాలు పాఠశాలలో నిత్యం జరుగుతూ ఉన్నాయి. గతంలో కూడా పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం బరువైన రాళ్లు తీయించడం వంటి వెట్టి చాకిరి పనులు చేయించవద్దు అని ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకుని వెళ్లిన కూడా ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులలో మార్పు రాకపోవడం చాలా బాధాకరమని ఈరోజు మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి పెద్దపల్లి డిఇఓ తో పాటు విద్యాశాఖ అధికారులు హాజరవుతున్నారు అనే విషయం తెలిసి కూడా ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ఏమాత్రం జంకు లేకుండా విద్యార్థులచే మధ్యాహ్న భోజన పాత్రలు మధ్యాహ్న భోజన అవసర నిమిత్తం వచ్చిన నూతన సామాగ్రిని పసిపిల్లలైన విద్యార్థులచే ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు దగ్గర ఉండి విద్యార్థులచే వెట్టి చాకిరి చేయించడాన్ని అటుగా వెళుతున్న కొందరు విద్యార్థుల తల్లిదండ్రులను ఆవేదనకు గురి చేశాయని ఇట్టి విషయాన్ని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే విద్యార్థుల పనులు విద్యార్థులే చేసుకోవాలి లేకుంటే మరి వారికోసం ఎవరు వచ్చి చేస్తారు అని సమాధానం చెప్పడం చాలా బాధాకరమని రాజుల వలె ఉపాధ్యాయులు దగ్గరగా ఉండి బానిసలు వలే విద్యార్థులచే వెట్టి చాకిరి చేయించడం చాలా బాధాకరమని అంతేకాకుండా పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించడం సరైన విధానం కాదని పిల్లలు విద్యను అభ్యసించడానికి వస్తున్నారా లేక పాఠశాలలో పనులు చేయడానికి వస్తున్నారా అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మంథనిలోని ప్రతి పాఠశాలలో ఇదే పరిస్థితి కనబడుతుందని ఇంత జరిగితే విద్యా కమిటీలు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంచార్జి మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకనే పలు పాఠశాలల్లో విద్యార్థులు వెట్టి చాకిరికి గురవుతున్నారని తిరిగి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

# విజయవంతంగా కొనసాగుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర






**జమ్మికుంట ఏప్రిల్ 7 (ది క్రైమ్ న్యూస్):** ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుల పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో భాగంగా 17. 18. 19 .20 వార్డులలో పాదయాత్ర చేయడం జరిగినది. జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు గారు పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ దేవస్థాన చైర్మన్ దేశిని కోటి మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య బొంగుని వీరయ్య గౌడ్ దేశిని సదానందం దిద్ది రాము రావికంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి

## - డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగం ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రూపొందించిన శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ డైరీని ఆవిష్కరించిన ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు, ప్రభుత్వ పథకాల అభివృద్ధి ఫలాలను లబ్దిదారులకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్య మాట్లాడుతూ, జర్నలిజాన్ని నమ్ముకుని కడుపేదరికాన్ని అనుభవిస్తున్న జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ కార్యనిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్, నాయకులు ఎర్రోజు వేణుగోపాల్, జంగ సంపత్, రేవెల్లి తిరుపతి, పూసాల వెంకటేష్, మంథని క్రిష్ణ, పెర్క నీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ గోపతి సురేష్

## - నూతన ఎస్ ఐ బాధ్యతల స్వీకరణ



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 7 (ది క్రైమ్ న్యూస్):** లక్షెట్టిపేట ఎస్ ఐ గా గోపతి సురేష్ సోమవారం ఉదయం 10గంటలకు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతకాలం ఎస్ఐగా పనిచేసిన సతీష్ కొమురంభీం అసిఫాబాద్ జిల్లాకు బదిలికావడంతో ఆయన స్థానంలో హాజిపూర్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన జి. సురేష్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

# ఏప్రిల్ 14లోపు రాజీవ్ యువ వికాసం పథకం చేసుకోవాలి

## - జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఏప్రిల్ 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ్, జైన్ , పార్సి) చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పోరేషన్ /ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ వెబ్సైట్ నందు. లేదా సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల్లో ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా జీవి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు





**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.నాయకులు గజమాలతో సత్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన కేకును కోసి జివి రామకృష్ణారావు అభిమానుల మధ్య పుట్టినరోజును జరుపుకున్నారు.కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై జీవి రామకృష్ణారావుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు వేడుకల్లో పాల్గొని జీవి రామకృష్ణారావుకు పూలబొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాజీ జెడ్పీటీసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ..... 2001లో టిఆర్ఎస్ ఆవిర్భావం నుండి పార్టీ జెండా మోస్తూ కరీంనగర్ జిల్లా నుండి తెలంగాణా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోశిస్తూ రాష్ట్ర సాధనకై కేసిఆర్ వెంట నడిచిన వ్యక్తి జీవి రామకృష్ణారావు అని కొనియాడారు. ఇటువంటి గొప్ప వ్యక్తి మానకొండూర్ వాసి అయినందుకు గర్విస్తున్నామని పేర్కొంటూ రానున్న రోజుల్లో జీవి రామకృష్ణారావు మరిన్ని ఉన్నతమైన పదవులు అదిరోహించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ జీవి రామకృష్ణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల యువజన నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు జీవి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**లక్షెట్టిపేట, ఏప్రిల్07,( ది క్రైమ్ న్యూస్):** మండలంలోని పాత కొత్త కొమ్ముగూడెం, మున్సిపాలిటీ లోని పలు వార్డ్ లలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్, అభియన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ముఖ్య అతిధి గా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమాట్లాడుతూ...రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, కలసికట్టుగా పోరాడి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించినరాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పింగళి రమేష్,మండల అధ్యక్షులు ఎండి ఆరిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణచందర్ రావు, చింత అశోక్ కుమార్, నాగభూషణం, జిల్లా ఆర్టిఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షులు అనిల్, పట్టణ యూత్ అధ్యక్షులు రాందేని వెంకటేష్, యూత్ అధ్యక్షులు బొప్పు సుమన్, సందేలా సురేష్, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, సురేష్ నాయక్, బియ్యల తిరుపతి, కందుల మోహన్, రాజు, కాంగ్రెస్ నాయకులు అన్నం చిన్నాన్న, మండల, మున్సిపాలిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్థానిక చంద్రశేఖర్ నగర్ లో గల గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ లో స్పార్క్ పేరుతో సోమవారం స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్ -2025 వేడుకలు, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూకేజీ, 5 వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందించడం జరిగినది. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొన్న ఆహుతులని అందరిని అలరించాయి. పాఠశాల కరెస్పాండంట్ అదర్సండే సమ్మారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు పరిపాటి అంజారెడ్డి అధ్యక్షులు, కంది రవీందర్ రెడ్డి, స్టేట్ ఉపాధ్యక్షులుబందారపుయాదగిరిగౌడ్,మేజిక్ రాజాపాఠశాల డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని తూర్పు దర్వాజ, పల్లేమీద జాతీయ రహదారిపై బస్ షెల్టర్ లను ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.గ్రామం నుండి విద్యార్థులు,కూలీలు, రైతులు ఎక్కువగా కరీంనగర్ ,వరంగల్ కు వెళ్తుంటారని రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతం కనుక ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెడ్డులను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు డి.శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, కనకం రాకేష్, బి.శ్రీదర్, ముడుపు ప్రేమ్ కుమార్, వెంకట్,వరహల చారి తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడి చిన్నారులకు కంటి పరీక్షలు



**ధర్మపురి, ఏప్రిల్ 7, (ది క్రైమ్ న్యూస్):** అంగన్వాడి చిన్నారులకు కంటి, మానసిక పరీక్షలు నిర్వహించినట్లు ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్ డా. వెంకటేష్ తెలిపారు. సోమవారం జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో రెండు కార్యక్రమాలు ఏప్రిల్ 7 నుండి ప్రారంభిస్తున్నట్టు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరేట్ వీటికి మార్గదర్శకాలను రూపొందించినట్లు ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్ డా. వెంకటేష్ పేర్కొన్నారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలో న్యూ హరిజనవాడలోని అంగన్వాడి 4వ సెంటర్‌లో అంగన్వాడి చిన్నారులకు కంటి పరీక్ష, మానసిక పరీక్షలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆరేళ్లలోపు పిల్లలకు కంటి మానసిక సమస్యలు గుర్తించేందుకు అంగన్వాడీ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 70 మంది చిన్నారులును డాక్టర్లు పరీక్షించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె మెడికల్ ఆఫీసర్ డా. వెంకటేష్ డా.మహేశ్వరి ఫార్మసిస్ట్‌శృతి,రాజేశ్వరి, అంగన్వాడీ సూపర్వైజర్ కుసుమ, టీచర్ మాధవి లత, ఆయా మల్లమ్మ చిన్నారుల పేరెంట్స్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వ్యవసాయ బావులు

**- కలెక్టర్‌కు వినతి పత్రం**



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ లో రహదారిని ఆనుకొని ఉన్న వ్యవసాయ బావులకు వెంటనే రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర యువజన నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.రహదారి మూలమలుపుల వద్ద ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు పనులు పూర్తిచేసిన వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా సదరు కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యంతో పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ దీని వల్ల వ్యవసాయ బావుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు కాంట్రాక్టర్లు, ఆర్అండ్ బి అధికారులు వెంటనే రహదారులకు ఇరువైపు ఉన్న రైతులకు నష్టపరిహారం చెల్లించి వ్యవసాయ బావులను పూడ్చాలని లేనిపక్షంలో వాహనదారులతో కలిసి రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర యువజన నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ హెచ్చరించారు.

## పదోన్నతి పొందిన కానిస్టేబుల్‌కు సత్కారం...



**ఇల్లందకుంట ఏప్రిల్ 7 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న 1996 బ్యాచ్ కనుకుంట్ల లక్ష్మణ్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది, బదిలీ పై మెదక్ జిల్లాకి వెళుతున్న సందర్భంగా, మూడు సంవత్సరాలు గా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో తన సేవలకు గాను ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్, స్టేషన్ సిబ్బంది సత్కరించే అభినందనలు తెలిపారు.

# కేసిఆర్ స్క్రిప్ట్ రాసి పంపుతే బండి చదువుతున్నట్టు ఉంది

- బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో కానీ మా నాయకులను అంటే ఊరుకోం
- బండి సంజయ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంతో అనుమతి ఇప్పించాలి
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 7(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు.బండి వాఖ్యలను చేస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్ ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండి కి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్ తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్,బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్త శుద్ధి ఉన్నా



కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు.జాతీయ పార్టీ అయిన బిజెపి లో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, చర్ల పద్మ, జీడీ రమేష్, సాయిరాం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మాసుం ఖాన్, బషీర్, భారీ, వాసు, శ్రీధర్ రెడ్డి, కీర్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మనం పరిరక్షించుకోవాలి...

**- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**






**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 7(ది క్రైమ్ న్యూస్):** జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై డివిజన్ల మీదుగా ముఖరంపుర జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు కొనసాగింది.ఈపాదయాత్రను ఉద్దేశించి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని దాన్ని కొన్ని పార్టీల మూర?పు పాలన వల్ల దాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడ్డదని అన్నారు.అదే విధంగా వంద సంవత్సరాల క్రితం అంటే 1995 లో మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టారని ఇది నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ పాదయాత్ర అన్ని డివిజన్లు పూర్తి అయ్యేంతవరకు కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, తాజుద్దీన్, మల్లికార్జున రాజేందర్, పెద్దిగారి తిరుపతి కొట్టే ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, తమ్మిడి ఎజ్రా, జ్యోతిరెడ్డి, కీర్తి కుమార్, రాజశేకేర్, జూపాక సుదర్శన్, మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జడ్జీలు

**- సురేష్, సీనియర్ సివిల్ జడ్జి**

**- అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి**






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్7(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సురేష్, సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి సందర్శించారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జడ్జి మాట్లాడుతూ వైద్యశాలలో ఉన్న అన్ని అధునాతనమైన పరికరాలను మరియు సౌకర్యాలను రోగులు ఉపయోగించుకోవాలని సూచించారు వైద్యశాలలోని ప్రతి వార్డును సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు అదేవిదంగా రోగుల బాగోగులను, వారికి అందే వైద్యం, మందులు, ఆహారం మొదలైన సౌకర్యాల గురించి సవివరంగా తెలుసుకొని రోగులు తమ తమ పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని ఆ పరిశుభ్రతే సగం రోగాలను తగ్గిస్తుందని, స్వయంగా శుభ్రతను పాటించే విధంగా వారిని ప్రోత్సహించాలని, వైద్యాధికారులకు సూచించెను. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ జగదీశ్వరరావు, మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరిండెంట్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## లస్మక్కపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

**- గ్రామ అభివృద్ధి నా లక్ష్యం మద్దుల ప్రశాంత్ పటేల్**



**వీణవంక, ఏప్రిల్ 7 (ది క్రైమ్ న్యూస్):** వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో సోమవారం గ్రామ అభివృద్ధిలో భాగంగా, ప్రభుత్వ సిసి రోడ్ నిర్మాణం స్మశాన వాటిక వరకు, గ్రామ యువ నాయకులు మద్దులప్రశాంత్‌పటేల్‌ఆధ్వర్యంలోకాంగ్రెస్‌నాయకులుసిసిరోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, నాయకులు దాసారపు లక్ష్మణ్,యువ నాయకులు సతీష్ యాదవ్, విద్యాసాగర్, శ్రవణ్, ఇసాక్ శ్రీను శ్రీరామ్ వినయ్ సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలి

**- పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలని పాస్టర్ సుదర్శన్ కోరారు. పెద్దపల్లి పట్టణంలోని పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి సందర్భంగా సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇటు తెలంగాణ ప్రభుత్వం, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలన్నారు. పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మతం కన్నా మానవత్వం ఉన్నవాడని, అనాథ పిల్లలను అక్కున చేర్చుకొని విద్యను నేర్పించి వివాహాలు చేశాడన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, ఉద్యోగస్తులుగా మార్చాడని, వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడానికి కృషి చేశాడని తెలిపారు. కుల నిర్మూలనకు కృషి చేస్తూ, మనిషిని మతం దృష్టితో చూడకుండా మనిషిని మనిషిలా చూడాలని హితబోధ చేసేవాడన్నారు. ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలి నిర్వహించి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.ద

## అర్హులకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్

**ధర్మారం, ఎప్రిల్,7 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలంలోని రామయ్యపల్లె గ్రామంలో ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు కోటా మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయనున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్ హాజరై.. అర్హులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతోనే ప్రభుత్వం సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి, ఖిలావనపర్తి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ పోలు దాసరి సంతోష్, తాజా మాజీ ఉపసర్పంచ్ పంజాల లత శ్రీనివాస్, దొంగతుర్తి మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్వాల రాజేశం, లైశెట్టి రాములు, సముద్రాల మల్లయ్య, మార్క తిరుపతి, ఇంఛార్జి డీలర్ తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కాకర్లపల్లిలో సన్న బియ్యం పంపిణీ

రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 07:- మంథని మండలం కాకర్లపల్లి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నరకం బియ్యం పంపిణీ చేశారు. సోమవారం కాకర్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంతి ఏనుముల రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లకి పాలాభిషేకం చేశారు. కాకర్లపల్లి గ్రామ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు కనవేన ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మెండె రాజయ్య మాట్లాడుతూ మా నాయకుడు ఐటి పారిశ్రామల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఇచ్చిన మాట ప్రకారం ఆనాడు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉండి ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలో ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు సన్న బియ్యం అట్టడుగు వర్గాల ఉన్న పేద ప్రజలకు రెండు పూటలా కడుపునిండా అందించే విధంగా శ్రీధర్ బాబు కాంగ్రెసు పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల బాగోగులు చూస్తోందన్నారు. ఎక్కడా రాజీలేకుండా దశల వారీగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందింస్తూ అభివృద్ధి దిశలో ముందుకు సాగుతోందిని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ల శంకర్, తన్నీరు లక్ష్మన్, అకుల మల్లయ్య, ఇసంపెల్లి మహేందర్, చెవుల బాపు, ఎలగందుల రవి, భాస్కర్ల



రాజయ్య, ఎలక్కుర్తి కత్తన్న, వర్షబోయిన రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎలకుర్తి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుంటుకు గణేష్, బడుగు సతీష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 07:-** మంథని పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ శ్రీ సీతారామ సేవ సదన్ వారు ఉచిత అంబులెన్స్ సేవలు సోమవారం ప్రారంభించారు. శ్రీ గాయత్రీ నిత్యాన్నాదనా సత్రం, బ్రాహ్మణ సేవా సంఘం వారి అభ్యర్థన మేరకు ధర్మపురి ప్రజల సేవ నిమిత్తం ఉచితంగా అంబులెన్స్ను ప్రారంభించారు. శ్రీ సీతారామ సేవా సంఘం సంస్థ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కోశాధికారి అంబరీష్ రావు, సంయుక్త కార్యదర్శి పల్లి ప్రహ్లాద్, కార్యవర్గ సభ్యులు సువర్ణ మహదేవ్, గట్టు ప్రదీప్, ప్రముఖ న్యాయవాది శశిభూషణ్ కాచే తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### - ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ శ్రావణి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 07:-** ప్రజలు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎం.ఎల్.హెచ్.పిఆర్. డాక్టర్ శ్రావణి,ఏఎన్ఎం పి.శ్వేతలు సూచించారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంథని మండలంలోని గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య డాక్టర్ సృజన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే హెచ్ పి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులు, నవజాత శిశువులు, వివిధ వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలు,వాటి నివారణ-సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వాటిని దూరంగా పారదోలాలన్నారు.వేసవి కాలంలో వడగాలులు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత శుభత పాటించాలని,శారీరక ఆరోగ్యంతో ఉండాలని వారు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మంథని ఆరోగ్య ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో బిపి,షుగర్, లెప్రసీ,టిబి,వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఆర్ సంధ్యారాణి,డి.రమ.బి రాధ.ఏ.స్వరూపరాణి, బి.అనురాధ,బి.రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్య దినోత్సవం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 07:** మంథని మండలంలోని ఏక్లాస్ పూర్ లో సోమవారం పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది డాక్టర్ జ్యోతి (స్వప్న), ఏ న్ ఎమ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారని వివరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్య ఆరంభాలు - ఆశాజనక భవితవ్యలు,మాతృ మరణాల, నవజాత శిశు మరణాల గురించి వివరించారు. నాణ్యమైన ప్రసూతి సంరక్షణ పొందడం, ప్రతీ స్త్రీ ప్రాథమిక మానవహక్కు. తల్లి, బిడ్డల ఆరోగ్యం సామాజిక, ఆర్థిక అభివృధి ముడిపడి ఉన్నాయి. తల్లి, బిడ్డకు ఏ సమస్య వచ్చినా వెంటనే చేరుకోగల దూరంలో 24 గంటల ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి అని చెప్పారు. "ఆరోగ్యపూ అలవాట్లు - సిరిసంపదలకు తొలిమెట్టు."తరచూ చేతులను శుభ్రం చేసుకుందాం, ఆరోగ్యంగా ఉందాం,అని వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ .జ్యోతి, స్వప్న ఏ న్ ఎమ్, ఆశాలు లక్ష్మీ, రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 07:-** మంథని విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ ప్రొఫెషనల్ ( వోపా) ఆధ్వర్యంలో సోమవారం మంథని పట్టణం లోనీ గాంధీ చౌక్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన ఈ చలి వేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వో పా సంఘం నాయకులు తంగళ్ళపల్లి మధుకర్, కొమురోజు శ్రీనివాస్, ముల్కల రాజశేఖర్, కండక్టర్ సత్యనారాయణ, దశరథం, పురుషోత్తం, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు విజయకుమార్, సభ్యులు వంగల తిరుమలేష్, కొమురోజు వేణు, మూగల సత్యనారాయణ, ప్రకాష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జివిఆర్ పేరుతో కూలీలకు ఆహార ప్యాకెట్లు అందజేత



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సదయ్య గౌడ్ సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు జన్మదిన సందర్భంగా పోరండ్లలోని ఇటుక బట్టి కూలీలకు ఆహార ప్యాకెట్లు అందజేశారు.అనంతరం కేక్ కట్ చేసి జివి రామకృష్ణారావుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ తన అభిమానాన్ని చాటుకున్నాడు.

## పింఛన్ ఎప్పుడు పెరుగుతది బాంచన్

### - నాయకులకు పెన్షన్ దారుల సూటి ప్రశ్న? - కొత్తయ్ ఇత్తలేరు... పాతై పెంచుతలేరు - ఏడాదిన్నరగా పాత పెన్షనే దిక్కు - దరఖాస్తుదారుల ఎదురుచూపులు - కాంగ్రెస్ సర్కార్ పై కన్నెర్ర

**( ది క్రైమ్ న్యూస్ ) బ్యూరో:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పెంచుతామన్న ఆసరాపెన్షన్ల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఆశతో ఎదురు చూస్తున్నారు పేద ప్రజలు. నానాటికి పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరలతో కెసిఆర్ నాటి పాత విధానంలో ఇస్తున్న 2000 ఏమాత్రం సరిపోక పెన్షన్ ఎప్పుడు పెరుగుతది బాంచన్?అంటూ చోటామోటా గల్లీ లీడర్లను దీనంగా.. సూటిగా అడుగుతున్నారు. జరమీరన్నా.. అన్నకు చెప్పుండ్రి అంటూ బతిమాలు కుంటున్నారు. కానీ ఒక్కసారి సీన్ రివర్స్ చేస్తే.... మాది సుమారు 135 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పార్టీ.. అదీ కాకుండాసుమారు 75 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన జాతీయ పార్టీ. మేమందరం కూడా ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ముఖ్యమంత్రులుగా అపార అనుభవం ఉన్నవాళ్లమే .. అన్ని రంగాల మీద అవగాహన కలిగిన వాళ్ళమే . ఈ 6 గ్యారంటీలు ఇవ్వడం అనేది మాకు పెద్ద పని కానే కాదు.... ఎట్ల చేయాల్నో! ఏం చేయాల్నో! మాకు అంతా తెలుసు అంటూ ఎన్నికల్లో ఓట్లకు గాలం వేసిన అధికార పార్టీ ఇప్పుడు ఆ గ్యారెంటీని గాలికి వదిలేసి వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేక ఫ్లేట్ ఫిరాయించింది. ఏ మీటింగ్ లో అయిన ఒక్క నాయకుని నోట కూడా పెన్షన్ల ముచ్చట రాకపోవడంతో జనాలు ఓడ సామెతను గుర్తు చేసుకుంటున్నారు. మేము అధికారంలోకి వస్తే 2000 ను 4000 చేస్తం. 4000 ను 6000 చేస్తం.... అంటూ కోతలు కోసిన నాయకుల మాటలు కోటలు దాటాయే కానీ చేతల్లో గడప కూడా దాటలేదు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆర్భాటంగా ప్రజాపాలన పేరుతో గ్రామసభలు నిర్వహించి అన్ని సంక్షేమ పథకాలకు ఒక్కటే దరఖాస్తు అంటూ చెప్పడంతో అందరూ సంబరపడ్డారు. ఆ తర్వాత కొన్నాళ్లకు మళ్లీ గ్రామ సభల పేరుతో మళ్లీ దరఖాస్తు చేసుకోమన్నారు... ఇలా అనేక సందర్భాల్లో దరఖాస్తుల వాయిదాలు పెరిగాయి తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఒక్క దరఖాస్తుకు కూడా మోక్షం దొరకలేదు. దీంతో ముసలాముతక అందరూ ప్రభుత్వం పై కన్నెర్ర చేస్తున్నారు. మొదట్లో ఆరు గ్యారంటీలు ఆ తర్వాత గ్రామ సభల్లో నాలుగు గ్యారంటీలు అంటూ గ్యారంటీల గారడీ చేసిన నాయకులు పింఛన్లను అట్టకెక్కించడంతో ఇక "పెంచరు "అనేది గ్యారెంటీగా కనబడుతున్నది. రెండు లక్షల లోపు ఉన్న రుణాల మాఫీని ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేసినట్టే ఆసరా పెన్షన్ల గతి కూడా ఇంతే అనుకుంటున్నారు. అనేక సందర్భాలలో దరఖాస్తులు పెట్టుకున్న వాళ్లకు జిరాక్స్ పేపర్ల పైకం బొక్క మినహా ఇప్పటివరకు ఒరిగిందేమీ లేదు. మండలానికి ఒక్కొక్క గ్రామం చొప్పున పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. ఇకనైనా నాయకులు చొరవ తీసుకొని పెంచుతామన్న పెన్షన్ల మీద ప్రభుత్వపరంగా వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేవలం పెన్షన్ల మీదనే ఆధారపడి బతికే బీద బిక్కి పేద జనాలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా లవకుశ నాటకం



**ముత్తారం.ఏప్రిల్.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం లవకుశ నాటక ప్రదర్శన నిర్వహించారు.ఈ సన్నివేశాల్లో రాముడు పాత్రగా రాజిరెడ్డి,సీతగా కాసు సమ్మయ్య,లక్ష్మణుడిగా పరికిపండ్ల మొగిలి,భరతుడిగా అలవోజు రవీందర్,శత్రుఘ్నుడు గా అనంతరెడ్డి,లవుడిగా కొలిపాక శ్రీనివాస్,కుశుడిగా కంచెం రమేష్ పాత్రలు పోషించారు.ఈ ప్రదర్శనతో ప్రజలందరూ భక్తితో మునిగిపోయారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను ఇలా మళ్లీ లవకుశ నాటక రూపంలో ప్రదర్శించడం మాకు చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.నేటి యువత ఎవరైనా ముందుకు వస్తే వారికి నాటక ప్రదర్శన నేర్పించి రాబోయే తరానికి కలలను కాపాడే విధంగా చేస్తామని కళాకారులు అన్నారు.

## మద్యం ప్రియులకు అడ్డాగా మారిన గ్రామపంచాయతీ ఆవరణం

### - చీకట్లో అడవి శ్రీరాంపూర్ జిపి




**ముత్తారం.ఏప్రిల్.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ సాయంత్రం కాగానే చిమ్మ చీకట్లో ఉంటుంది.చీకటి పడగానే గ్రామపంచాయతీ దగ్గర కనీసం వెలుతురు కోసం లైట్లు వేసే వారే కరువయ్యారు. గ్రామపంచాయతీ పరిసర ప్రాంతంలో చీకటి ఉండడం వలన మద్యం ప్రియులకు మంచి అడ్డాగా మారింది .ఉదయం గ్రామపంచాయతీ ముందు మెయిన్ రోడ్డు నుంచి పోయే వాహనదారులకు, అవసరాల కోసంజిపికి వచ్చే వారికి నిత్యంమందు సీసాలు, గ్లాసులే దర్శనమిస్తున్నాయి. జిపి ముందు ఉన్న చెత్తాచెదారం తీసేవారు కూడా లేరని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ కార్యదర్శికి పలుమార్లు విన్నపించిన పట్టించుకోవడం లేదని, సమయపాలన కూడా పాటించడం లేదని, పారిశుద్ధ్య పనులను పట్టించుకోవట్లేదని ఉన్నతాధికారులు వెంటనేస్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రీ స్కూల్ మేళ...





**జమ్మికుంట ఏప్రిల్ 7 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జమ్మికుంట మండలంలోని ఆపాది జమ్మికుంట అంగన్వాడి సెంటర్ నందు ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి, ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇంగ్లీష్ మీడియం చెప్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు సూపర్వైజర్ శిరీష అంగన్వాడీ టీచర్లు ఎన్ రాజేశ్వరి, ఎం కవిత ఆశా వర్కర్లు బి రమాదేవి, డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహణ

**ముత్తారం.ఏప్రిల్.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి అమరేందర్ రావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్యానికి హాని కలిగించే కీలకమైన ఒక సమస్యను తీసుకొని దానిపై ఏడాది పొడవునా అవగాహన కల్పిస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళలు మరియు శిశువులకు అధిక నాణ్యతగల సంరక్షణను పొందేలా ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను పునరుజ్జీవింప జేయాలని డబ్ల్యూహెచ్వో పిలుపునిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ గ్రేసీమనీ,దల్యాబ్ టెక్నీషియన్ అనిల్, వైట్కద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్

# బెంగళూర్ ఉత్కంఠ విజయం

ముంబై: ఐపిఎల్‌లో భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత బ్యాటిం గ్ చేసిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్ విరాట్ కోహ్లి 42 బంతుల్లో 8 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 67 పరుగులు చేశాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన రజత్ పటిదార్ 32 బంతుల్లోనే 4 సిక్స్‌లు, ఐదు ఫోర్లతో 64 పరుగులు సాధించాడు. లివింగ్‌స్టోన్ మరోసారి నిరాశ పరిచాడు. అతను ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఇక వికెట్ కీపర్ జితేశ్ శర్మ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. 19 బంతుల్లోనే 4 సిక్సర్లు, రెండు ఫోర్లతో 40 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. తర్వాత భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్య 15 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42, తిలక్ వర్మ 29 బంతుల్లోనే 4 ఫోర్లు, నాలుగు బౌండరీలతో 56 పరుగులు చేసినా ఫలితం లేకుండా పోయింది. బెంగళూరు బౌలర్లు కీలక సమయంలో వికెట్లు తీసి జట్టుకు విజయం సాధించి పెట్టారు.





## శుభమన్ గిల్ ఖాతాలో మరో రికార్డు


గుజరాత్ టైటాన్స్ సారథి శుభమన్ గిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సరికొత్త రికార్డు సృష్టించాడు. 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న పిన్న వయస్కుడిగా నిలిచాడు. కేవలం 24 ఏళ్ల 215 రోజుల్లో గిల్ ఈ ఘనత సాధించాడు. తద్వారా రన్‌మెషిన్, %=జదీ% స్టార్ విరాట్ కోహ్లి పేరిట ఉన్న రికార్డును ఈ యువ క్రికెటర్ బద్దలు కొట్టాడు. విరాట్ మూడువేల పరుగుల మార్క్‌ను 26 ఏళ్ల 186 రోజుల్లో సాధించాడు. ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో శుభమన్ గిల్ మరో రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 3000 పరుగులు సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా గిల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ 80 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని సాధించగా.. గిల్ 94 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇటీవల భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిన శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ప్రదర్శన, నిలకడయిన ఆటతో రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదే అతడిని ప్రముఖ క్రికెటర్ల సరసన చేరేలా చేసింది. తక్కువ ఇన్నింగ్స్‌లో 3,000 పరుగుల మైలురాయిని చేరుకోవడంలో క్రిస్ గేల్, కేఎల్ రాహుల్, జోస్ బట్లర్ వంటి వారి సరసన నిలిపింది. గిల్ ఐపీఎల్‌లో రాణించడమే కాకుండా, దేశం తరఫున ఆడే సిరీస్‌లలో సైతం అద్భుతమైన ఆటతో తాజాగా టీ20ల్లో 4వేల పరుగుల మైలురాయిని కూడా అధిగమించాడు. 2022లో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ తరఫున అరంగేట్రం చేసిన అతను ఆ జట్టుకు కీలక ఆటగాడిగా మారాడు. ఇప్పటివరకు గుజరాత్ తరఫున గిల్ 1,500 పరుగులు చేశాడు. గుజరాత్ జట్టు విజయానికి కీలకమైన ఇన్నింగ్స్, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలతో దూసుకెళ్తున్నాడు. ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్‌కు వెళ్లడంతో ఈ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించాడు.

## డిఆర్ఎస్ అప్పీల్ ను చూడకుండా కుల్దీప్ సేన్ ను అడ్డుకున్న రియాన్ పరాగ్..!

ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, 24వ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ కు చెందిన రియాన్ పరాగ్, కుల్దీప్ సేన్ మధ్య మైదానంలో ఒక ఫన్నీ ఇన్సిడెంట్ జరిగింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. గుజరాత్ టైటాన్స్ ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో చివరి బంతి వరకు మ్యాచ్ ను తీసుకొచ్చి విజయాన్ని అందుకుంది. గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో తొమ్మిదో ఓవర్ లో.. గుజరాత్ బాట్స్మెన్ సాయి సుదర్శన్ స్కూప్ షాట్‌కు ప్రయత్నించాడు. అది తప్పిపోయిన బంతి అతని ప్యాడ్ లను తాకింది. కుల్దీప్ సేన్ వెంటనే అప్పీల్ చేసినా అంపైర్ కదలకుండా ఉండిపోయాడు. దాంతో కెప్టెన్ సంజూ శాంసన్ వెంటనే రివ్యూను ఎంచుకున్నాడు. ఇక రీప్లేలను పరిశీలిస్తున్నప్పుడు., పిచ్ కి దగ్గరగా నిలబడిన పరాగ్ , ఊహించని విధంగా సేన్ స్క్రీన్ ను చూడకుండా అడ్డుకున్నాడు. రివ్యూ ఫలితాన్ని చూసే అవకాశాన్నికుల్దీప్ సేన్ కి నిరాకరించాడు. 'తూ మత్ దేఖ్, తు మత్ దేఖ్' (మీరు చూడకండి, మీరు చూడకండి) అని పరాగ్ చెప్పడం అక్కడ క్లియర్ గా కనిపించింది. 197 పరుగుల టార్గెట్ ను గుజరాత్ టైటాన్స్ తన ఇన్నింగ్స్‌లో మొదటగా కాస్త నెమ్మదిగా ఇన్నింగ్స్ ని ఆరంభించి., రానురాను స్పీడ్ పెంచడంతో చివరకి విజయాన్ని అందుకున్నారు. ఇకపోతే, ఆఫ్ఘనిస్తాన్ ఆల్-రౌండర్ రషీద్ ఖాన్ కేవలం 11 బంతుల్లో అజేయంగా 24 పరుగులు చేసి, మ్యాచ్ చివరి బంతికి బౌండరీతో ప్రేక్షకులకి థ్రిల్లింగ్ విక్టరీని అందించాడు. ఇక రషీద్ ఖాన్ ఆల్ రౌండ్ ప్రదర్శనకు, అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. దింతో ఈ సీజన్ లో రాజస్థాన్‌కు మొదటి ఓటమిని చవి చూసింది.

## టామ్ బాంటన్ నయా రికార్డు

లండన్: ఐపిఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా ఓ ఇంగ్లండ్ ఆటగాడు అద్భుతం చేశాడు. ఎన్నో ఆశలతో ఐపీఎల్లో ఆడాలనుకున్న నిరాశే మిగిలిన టామ్ బాంటన్ బ్యాట్ ఝులిపించి పరుగుల వరద పారించాడు. ప్రస్తుతం సోమర్‌సెట్‌తె జరిగిన కౌంటీ డివిజన్1 మ్యాచ్‌లో బరిలోకి దిగిన ఈ స్టార్ ప్లేయర్.. ఏకంగా 150 సంవత్సరాల రికార్డును బ్రేక్ చేశాడు. కౌంటీడివిజన్‌లో అత్యధిక స్కోరు నమోదు చేశాడు. అతను వోర్సెస్టర్‌షైర్‌పై ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. 381 బంతుల్లో 344 పరుగులు.. రెండో రోజు ముగిసే సమయానికి, టామ్ బాంటన్ 381 బంతులు ఎదుర్కొని 53 ఫోర్లు, 1 సిక్సర్ సహాయంతో 344 పరుగులు చేశాడు. అతను ఇప్పటి వరకు మొత్తం 496 నిమిషాలు బ్యాటింగ్ చేశాడు.



## టీ20ల్లో కోహ్లి సంచలనం.. తొలి భారత క్రికెటర్‌గా రికార్డు

భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి టీ20ల్లో సంచలనం సృష్టించాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన విరాట్ ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 13 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ విధ్వంసక బ్యాటర్ 386 ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల క్లబ్‌లో చేరాడు. ఈ మైలురాయికి చేరుకున్న తొలి భారత ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడీ మాజీ సారథి. ఐపీఎల్ 18వ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న ఈ ఆర్సీబీ ఓపెనర్ ముంబై ఇండియన్స్ పై అర్ధ శతకం బాది ఈ ఫీట్ సాధించాడు. పొట్టి క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఆటగాళ్లు వెస్టిండీస్ లెజెండ్ క్రిస్ గేల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. యూనివర్సల్ బాస్ అయిన గేల్ కేవలం 381 ఇన్నింగ్స్‌ల్లోనే టీ20ల్లో 13, 000 రన్స్ బాదేశాడు.





## మైదానంలో ధోనీ ఇప్పటికీ ప్రమాదకరమే.. పంజాబ్ హెడ్‌కోచ్

ఐపీఎల్ పద్దెనిమదో సీజన్‌లో సమీకరణాలు మారుతున్నాయి. ఫేవరెట్ జట్లు సైతం కుదేలవుతున్నాయి. హ్యాట్రిక్ విజయాలు కొడుతుందనుకున్న పంజాబ్ కింగ్స్(%ూబబఅయిఖఎ ఖఱఅస్త్రం%) ఓటమి పాలైంది. మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్(%జష్ట్రవఅఃఖఱ రాబజూవతీ ఖఱఅస్త్రం%) జట్టేమో వరుసగా నాలుగు మ్యాచుల్లో పరాజయం పాలైంది. భారీ ఛేదనలో చతికిలపడుతున్న సీఎస్కే.. మంగళవారం పంజాబ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో చెన్నై మాజీ సారథి ఎంఎస్ ధోనీ(%మీ ఐష్ట్రశీఅఱ%)పై పంజాబ్ హెడ్‌కోచ్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఒక లెజెండ్. నలభైల్లోనూ అతడు వికెట్ కీపింగ్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. ముఖ్యంగా స్పిన్నర్ల బౌలింగ్‌లో బ్యాటర్ క్రీజు దాటడమే ఆలస్యం.. రెప్పపాటులోనే స్టంపింగ్స్ చేస్తున్నాడు. ఇక బ్యాటింగ్ విషయానికొస్తే.. కొన్నేళ్లుగా అతడు ఎన్నో సంచలన ఇన్నింగ్స్‌లు ఆడాడు. 10- 12 బంతుల్లోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగలడు ధోనీ. 18వ సీజన్‌లో పెద్దగా టచ్‌లో ఉన్నట్టు అనిపించం లేదు. ఈ ఎడిషన్‌లో అతడి ఫామ్‌ను బట్టి వీడ్కోలుపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. సీఎస్కే చాలా గట్టి టీమ్. ఆ జట్టుతో మ్యాచ్‌ను తేలికగా తీసుకోము' అని పాంటింగ్ అన్నాడు. 4 మ్యాచుల్లో 76 రన్స్ ఐదుసార్లు ఐపీఎల్ విజేతగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి తడబడుతోంది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర వైఫల్యం.. మిడిలార్డర్ విఫలం కావడంతో పెద్ద లక్ష్యాల్ని ఛేదించలేక పోతుంది. గత సీజన్లలో మెరుపులు మెరిపించిన ధోనీ సైతం మునపటిలా ఆడడం లేదు. మోకాళ్ల నొప్పి సమస్యతో బాధ పడుతున్న అతడు.. సుదీర్ఘ సమయం బ్యాటింగ్ చేసే పరిస్థితి లేదు. ఇప్పటివరకూ 4 మ్యాచుల్లో మహీ 76 రన్స్ చేశాడంతే. మంగళవారం పంజాబ్ సొంత ఇలాకా ముల్లనూర్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న పంజాబ్.. 9వ స్థానంలో ఉన్న చెన్నై ముందంజ వేసేందుకు ఇది కీలకమైన మ్యాచ్.

## అయ్యా అయ్యా .. ఒక్క మ్యాచ్ అయినా గెలవండయ్యా ప్లీజ్..!

పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్నట్టుగా ఉంది సన్ రైజర్స్ హైదరాబాద్ టీం పరిస్థితి. ఈ సీజన్ ఐపీఎల్ ప్రారంభానికి ముందు సన్ రైజర్స్ టీం చూసిన వారంతా , ఈ ఏడాది కచ్చింతంగా ఐపీఎల్ విన్నర్ హైదరాబాదే అని అనుకున్నారు.ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ టీంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతానికి భిన్నంగా చాలామంది అభిమానులు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మద్దతుగా నిలుస్తున్నారు. క్రికెట్ అభిమానులు సైతం ఈ ఏడాది జరిగే ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ కప్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందరి అంచనాలకు తగ్గట్టుగానే సీజన్ తొలి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించింది.తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి తొలి మ్యాచ్‌తోనే బోణీ కొట్టింది. ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోర్‌ను నమోదు చేసింది. అయితే ఇదే జోరును సన్ రైజర్స్ హైదరాబాద్ కొనసాగించలేకపోయింది. లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో ఓటమిపాలైంది.ప్రత్యర్థి ముందు 191 పరుగుల టఫ్ టార్గెట్ చేసినా దాన్ని కాపాడుకోవడంలో విఫలమైంది. సొంత గ్రౌండ్‌లో సన్ రైజర్స్ ఓడిపోవడం అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. ఆ తర్వాత జరిగిన రెండు మ్యాచ్‌లో కూడా హైదరాబాద్ టీం ఓడిపోయింది. హెడ్, అభిషేక్ శర్మ నుంచి ఇప్పటి వరకు సరైన ఇన్నింగ్స్ రాలేదు. ముఖ్యంగా అభిషేక్ శర్మ తన స్థాయికి తగ్గట్టు రాణించలేకపోతున్నాడు. మరోవైపు తెలుగోడు అయిన నితీష్ కుమార్ రెడ్డి కూడా ఫెయిల్యూర్స్ కూడా జట్టుకు ఇబ్బందికరంగా మారింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నితీష్ కుమార్ రెడ్డి స్లో బ్యాటింగ్‌పై తీవ్ర విమర్శలొచ్చాయి. ఆడన రెండు మ్యాచ్‌ల్లో నితీష్ కుమార్ రెడ్డి ఫ్లాప్ అయ్యాడు.హెన్రీచ్ క్లాసెన్ కూడా స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోతున్నాడు. పెసర్లు రాణించాల్సి ఉంది.విజయంతో





ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో పాయింట్ల పట్టికలో అట్టడుగున 2 పాయింట్లతో 10వ స్థానంలో నిలిచింది. ఇటువంటి నేపథ్యంలో ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. తొలి ఓటమి తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో టాప్-5లో నిలిచింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ సొంత మైదానంలో అద్భుతంగా ప్రదర్శన ఇవ్వడం ద్వారా ట్రాక్‌లోకి తిరిగి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ మ్యాచ్‌లో కూడా సన్‌రైజర్స్ విజయం సాధిస్తేనే రేసులో నిలబడుతుంది.ఇటువంటి తరుణంలో సన్‌రైజర్స్ జట్టు విజయం సాధిస్తుందో లేదో చూడాలి.

# ఈ వేసవిలో కివీ పండు చేసే ఆరోగ్య అద్భుతాలు

# తెలిస్తే మీరు వదిలిపెట్టరు



ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ఏం తినాలి? ఏం తినకూడదు? అనే విషయాన్ని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ముఖ్యంగా పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. అందులోనూ సీజనల్ ఫ్రూట్స్ ను తినడం పొరపాటున కూడా మరిచిపోవద్దు. కివి పండ్లలో ఫుల్ పోషకాలు ప్రస్తుతం వేసవి కాలంలో ఉన్నాం. ఈ సీజన్లో దొరికే పండ్లను తింటే ఎంతో మంచిది. ఇక ఈ సీజన్లో మనం కివి పండును ఎక్కువగా తింటే మంచిదని చెప్పవచ్చు. కివి పండులో విటమిన్లు, విటమిన్ సి, విటమిన్ ఈ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ కివి పండును వేసవిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కివి పండ్లతో చర్మ ఆరోగ్యం కివి పండ్లను ప్రతిరోజు తినడం వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా వేసవికాలంలో కివి పండు చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కివి పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ప్రక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. కివి పండుతో గుండె ఆరోగ్యం కివి పండ్లు కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కివి పండులో ఉండే పోషకాలు విటమిన్ సి, పాలిఫెనాల్స్, పొటాషియం వంటివి గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ సి కారణంగా మన కంటి చూపు మెరుగు పడుతుంది. కివి పండ్లతో శరీరంలో మంచి బ్యాక్టీరియా చైనా, తైవాన్ ప్రధాన భూభాగానికి చెందినది అయిన కివి పండు న్యూజిలాండ్, కాలిఫోర్నియా వంటి దేశాలలో వాణిజ్యపరంగా బాగా పండిస్తారు. ప్రస్తుతం మనదేశంలో కూడా ఇది అన్ని ప్రాంతాలలోనూ అందుబాటులో ఉంది. కివి పండును చైనీస్ గూస్ బెర్రీ అని పిలుస్తారు. కివి పండ్లను తింటే మన శరీరంలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేసే కివీ పండు గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి కివీ ఉపశమనం కలిగిస్తుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణకు ఎంతగానో దోహదం చేస్తుంది.



## చింతపండుతో గోరింటా తయారుచేసుకోవచ్చని తెలుసా ? ఇంట్లోనే సింపుల్‌గా గోరింటా ఎలా చేసుకోవాలో చూడండి

గోరింటాకు అంటే ఇప్పటి జనరేషన్ కి పెద్దగా తెలీదు. ఇప్పటోళ్లకు తెలిసింది మెహందీలే. అయితే కొన్నేళ్ల క్రితం ఈ మెహందీల ప్లేస్ లో లేని గోరింటాకును వాడేవాళ్లు. ఒకప్పుడు ఇంటికి గోరింటాకు తెచ్చారంటే పెద్ద పండగే..దాన్ని రోట్లో వేసి బాగా రుబ్బి ఆడోళ్లు, మొగోళ్లు, పిల్లలు, పెద్దలు చాలా ఇష్టంగా చేతులకు, కాళ్లకు పెట్టించుకునేవాళ్లు. ముఖ్యంగా పెళ్లిళ్లు, పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో చేతులు, కాళ్లకు గోరింటాకుతో అందమైన డిజైన్లు వేసుకునేవాళ్లు. గోరింటాకు చర్మానికి సహజమైన రంగును అందించి అందంగా కనబడేలా చేస్తుంది. ఇది ఎలాంటి హానికరమైన రసాయనాలు లేకుండా వచ్చే అందం. ఇప్పటికీ పల్లెటూర్లలో ఇళ్ల దగ్గరే గోరింటాకు చెట్లను పెంచుకునేటోళ్లు చాలామందే ఉంటారు. గోరింటాకు కేవలం అందం కోసం మాత్రమే కాదండోయ్ కొన్ని సంప్రదాయాల్లో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. గోరింటాకు శుభసూచకంగా భావిస్తారు. దీనికి చల్లబరిచే గుణాలు కూడా ఉన్నాయని చెబుతుంటారు. గోరింటాకును జుట్టుకి రంగేయడానికి కూడా ఉపయోగిస్తుంటారు. ఇది జుట్టుకు సహజంగా రంగు వేయడమే కాకుండా కొన్ని పోషకాలను కూడా ఇస్తుందని నిపుణులు చెబుతుంటారు. చాలామంది పచ్చబొట్లు వేసుకుంటారు. కొన్ని పచ్చబొట్లు శాశ్వతమైనవిగా ఉంటాయి..కానీ గోరింటాకు తాత్కాలికమైనది. కాబట్టి మీరు వివిధ సందర్భాలలో వివిధ రకాల డిజైన్లను ప్రయత్నించవచ్చు. సిటీల్లో చాలామందికి గోరింటాకు లభించే అవకాశం ఉండదు. దీంతో రసాయనాలను కలిపిన మెహందీలను పెట్టుకుంటుంటారు. అయితే సహజమైన పద్ధతిలో ఇంట్లోనే గోరింటా సులభంగా తయారుచేసుకోవచ్చు. చింతపండుతో గోరింటా తయారుచేసుకోవచ్చని మీకు తెలుసా? అంతేకాకుండా దీనిని సంవత్సరం వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు అంట. మరి ఇంకెందుకు ఆలస్యం చింతపండుతో గోరింటా ఎలా తయారుచేసుకోవాలో ఇప్పుడు చూద్దాం. బురదలో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసా.. ఇంట్లోనే గోరింటా ఎలా తయారుచేసుకోవాలో చూడండి -ముందుగా ఒక గిన్నెలో నిమ్మకాయ సైజు అంత చింతపండు, 10 లవంగ మొగ్గలు, 1 స్పూన్ సోంపు, 2 స్పూన్ల టీపొడర్, 1 గ్లాస్ నీళ్లు పోసి మొత్తం కలిసేలా కలపండి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి ఈ గిన్నెను స్టవ్ మీద పెట్టండి. నీరు సగం అయ్యే వరకు బాగా మరగించి పక్కనపెట్టుకోండి. -తర్వాత దీనిని వడగట్టుకోండి. -వడకట్టగా వచ్చిన రసంలో బాగా ఎర్రగా ఉన్న కుంకుమ వేసి ఉండలు రాకుండా బాగా కలపాలి. -తర్వాత దీనిని చేతికి గోరింటాకు పెట్టుకున్నట్లుగా డిజైన్ వేసుకొని 1 గంట పాటు ఆరనివ్వాలి. -తర్వాత నీళ్లతో శుభ్రంగా కడుక్కుంటే గోరింటాకు పండితే ఎలా ఉంటుందో అలా వస్తుంది.

# చిరుధాన్యాలు కాదు ఆరోగ్యాన్నిచ్చే సిరిధాన్యాలు.. వదిలిపెట్టకండి

మన ఆరోగ్యం ఎవరి చేతులలోనూ ఉండదు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలోనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత సంపద ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏం చేసినా, ఎంత సంపాదించినా వేస్ట్. ఆరోగ్యం లేకుంటే జీవితమే వృధా అవుతుంది. చిరు ధాన్యాలపై ప్రజలలో పెరిగిన అవగాహన మరి మనకు ఆహారం అనగానే పండ్లు ,కూరగాయలు,ఆకు కూరలే గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్న ఆహారం చిరు ధాన్యాలు. ఇటీవల కాలంలో జనాలకు వీటిపైన చాలా అవగాహన పెరిగింది. చాలా చోట్ల చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. చిరు ధాన్యాల టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఇక చిరు ధాన్యాలతో పిండి వంటలు కూడా తయారు చేస్తున్నారు. చిరు ధాన్యాలలో వేటికవే స్పెషల్ ఇక ఎలాంటి చిరు ధాన్యాలతో మనం ఆరోగ్యంగా ఉంటామో తెలుసుకుందాం. చిరు ధాన్యాలలో కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, అండ్రు కొర్రలు ఇలా చాలానే ఉన్నాయి. ఈ చిరు దాన్యాలన్నీ వేటికవే స్పెషల్. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని భావించే వారు వీటిని ఒక టైం టేబుల్ ప్రకారం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. చిరుధాన్యాలతో ఆరోగ్యం చిరు ధాన్యాలలో మన శరీరానికి కావలసిన బోలెడు మిటమిన్లు, పోషకాలు ఉంటాయి. చిరు ధాన్యాలు ముఖ్యంగా మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవ్వటంతో పాటు మన శరీర బరువును తగ్గించటానికి చాలా బాగా ఉపయోగపడతాయి. అలాంటి ఆరోగ్యానిచ్చే వాటిలో రాగులు ఒకటి . ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అనీమియాను నివారిస్తాయి. రాగులు ఆహారంలో చేర్చుకుంటే ఆరోగ్యం రాగులను నానబెట్టి మొలకలు వచ్చాకా తినవచ్చు ఇలా తినడం వలన శరీరానికి మెరుగైన పోషకాలు అందుతాయి. ఆహారంలో రాగులను వివిధ రూపాల్లో



చేర్చుకోవచ్చు . రాగులను పిండిగా చేసుకుని రాగి జావ చేసుకోవచ్చు రాగిజావ మంచి పౌష్టికాహారం. రాగి పిండితో దోశ,ఇడ్లీలు కూడా చేసుకోవచ్చు. రాగి సంకటి చేసుకుని తిన్నా మంచిదే. గుండె సమస్యరాకుండా చేసే జొన్నలు ఇక చిరుదాన్యాలలో మరొక ముఖ్యమైన సిరి ధాన్యం జొన్నలు, ఈ చిరు ధాన్యాలు తినడం వలన హార్ట్ ను హెల్దీగా ఉంచుతాయి. మన శరీరంలో గుండె ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో చాలా మందిని హార్ట్ సమస్య వెంటాడుతుంది. ఇక హార్ట్ సమస్యను అరికట్టడానికి తృణ ధాన్యాలలో మేలైనవి జొన్నలు. శరీరంలో ఇమ్యూనిటీ నీ పెంచుతుంది. శరీరంలో అనేక మంచి మార్పులను తెస్తుంది. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర జొన్నలు అధిక బరువును నియంత్రిస్తాయి. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర చాలా కీలకం. చెడు కొలెస్ట్రాల్ ను కరిగిస్తుంది. షుగర్ లెవల్ ను పెరగకుండా అరికడుతుంది. జొన్నలని నానబెట్టి మొలకలుగా తినవచ్చు,లేదా జొన్నలను పిండిగా చేసి జొన్నరొట్టెల రూపంలో ఆహారంగా తినవచ్చు. జొన్న ఇడ్లీ, జొన్న దోశ వంటివి కూడా చేసుకుని తినవచ్చు. ఈ జొన్నలలో మాంసకృతులు అధికంగా ఉంటాయి. రక్తం పెరగటానికి తోడ్పడే ఇనుము ,క్యాల్షియం బి మిటమిన్లు ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేసే చిరు ధాన్యాలలో సజ్జలు స్పెషల్ ఫైబర్, మెగ్నీషియం పొటాషియం, జింక్ వంటి పోషకాలు సజ్జలలో పుష్కలంగా ఉంటాయి. అన్ని చిరు ధాన్యాలలో కెల్ల అధిక పోషకాలు సజ్జలలో ఉంటాయి..వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. సజ్జలను ఆహారంలో చేర్చుకుంటే మల బద్ధకం సమస్య ఉన్నవారికి ఉపశమనం కలుగుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధులను అరికడుతుంది గుండె జబ్బుల ప్రమాదం రాకుండా సజ్జలు కాపాడుతాయి. డయాబెటిస్ ఉన్న వారికి సజ్జలు సూపర్ ఫుడ్ రక్త ప్రసరణలో గ్లూకోజ్ ను నిదానంగా విడుదల అయ్యేలా చేస్తాయి సజ్జలు. రక్తపు చక్కర స్థాయిలను ఆకస్మికంగా పెరగకుండా సజ్జలు అరికడతాయి. ఇవి మధుమేహం వున్న వారికి లేదా మధుమేహం బారిన పడే అవకాశాలు ఉన్న వ్యక్తులకు మంచి ఆహారం. సజ్జలు మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి. సజ్జలను అన్నంగా, సజ్జల జావగా, ఇడ్లీ, దోశ వంటివి చేసుకుని కూడా తీసుకోవచ్చు. ముఖ్యమైన సిరి ధాన్యం కొర్రలు ఇక చిరుధాన్యాలలో మరో ముఖ్యమైన ఆహారంగా కొర్రలు చెప్పవచ్చు. కొర్రలలో ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు సమపాళ్ళలో ఉండి ఆహారంలో భాగంగా తీసుకున్న వారికి మేలు చేస్తాయి. కొర్రలతో తినేవారికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మధుమేహం,ఊబకాయం లాంటివి అస్సలు దరిచేరవు. ఊబకాయం, డయాబెటిస్ కు కొర్రలతో చెక్ బరువుని తగ్గించడంలో సహాయపడుతుంది. కోలన్ క్యాన్సర్ తో పాటు చాలా రకాల క్యాన్సర్ లను రాకుండా అరికడుతుంది .రక్తంలో చక్కెర స్థాయిలను అరికడుతుంది .

# మార్కెట్

## రిడెంప్షన్‌కు వేళాయె.. ఎస్‌జీబీ ముందస్తు ఉపసంహారణల తేదీలివే..

### ఎస్‌జీబీ ముందస్తు ఉపసంహారణల తేదీలివే..

### 2017-18 సిరీస్ 3-6కు ఈ నెలలోనే దరఖాస్తులు

సావరిన్ గోల్డ్ బాండ్లు (ఎస్‌జీబీ) 5 ఏండ్ల లాకిన్ పీరియడ్‌తో 8 ఏండ్ల కాలపరిమితిని కలిగి ఉంటాయి. ఈ బాండ్లు కొన్న 5 ఏండ్ల తర్వాతే ముందస్తు ఉపసంహారణలకు వీలుంటుంది. అంటే 6, 7, 8 సంవత్సరాల్లో మదుపరులు ఎప్పుడైనా తమ పెట్టుబడులను వెనుకకు తీసుకోవచ్చన్నమాట. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తేదీలను ప్రకటిస్తుంది. ఈ క్రమంలోనే 2017-18 సిరీస్‌లో ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ విజ్ఞప్తులకు అర్హత ఉన్న 4 విడుతలకుగాను చివరి తేదీలు విడుదలయ్యాయి. అయితే వీటి దరఖాస్తులకున్న గడువులు ఈ నెలలోనే ముగుస్తుండటం గమనార్హం. ఎస్‌జీబీల్లో మదుపు చేసినవారు ఈ అవకాశాన్ని వదులుకుంటే తదుపరి ప్రకటనదాకా ఆగాల్సిందే. ఇక ఆర్బీఐ ప్రకటించిన ఆ వివరాల్లోకి వెళ్తే.. మదుపరులు ఏం చేయాలి. ఎస్‌జీబీల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరులు రిడెంప్షన్ షెడ్యూల్‌ను జాగ్రత్తగా గమనించాలి. మనం కొన్న బాండ్లు ఏ ఆర్థిక సంవత్సరం, అందులో ఏ సిరీస్‌కు చెందినవో తప్పక తెలిసి ఉండాలి. అవి జారీ అయిన తేదీలనూ గుర్తుపెట్టుకోవాలి. అప్పుడే మనకు అవసరమైతే మెచ్యూరిటీకి ముందే రిడెంప్షన్ (బాండ్ల నగదీకరణ)కు వీలుపడుతుంది. ఇక ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఎన్ఎస్‌డీఎల్/సీడీఎస్ఎల్/ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్/రిసీవింగ్ ఆఫీసులకు పంపాలి. ఆర్బీఐ ఇచ్చిన గడువులోగా దరఖాస్తుల్ని అందజేస్తేనే రిడెంప్షన్‌కు వీలుంటుంది. ఏమిటీ ఎస్‌జీబీలు? సావరిన్ గోల్డ్ బాండ్లు అంటే ప్రభుత్వ సెక్యూరిటీలు. కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ జారీ చేస్తుంది. ఈ బాండ్లు గ్రాముల లెక్కన ఉంటాయి. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలైతే గరిష్ఠంగా 4 కిలోలు.. ట్రస్టులు, నిర్దేశిత సంస్థలు 20 కిలోల బంగారానికి సమానంగా పెట్టుబడులు పెట్టవచ్చు. భౌతిక బంగారానికి ప్రత్యామ్నాయంగా ఈ ఎస్‌జీబీలను కేంద్రం 2015 నవంబర్‌లో పరిచయం చేసింది. దేశంలో నగలు, ఇతరత్రా రూపాల్లో నిరుపయోగంగా ఉండే బంగారం పరిమాణాన్ని తగ్గించాలన్నదే ఈ బాండ్ల లక్ష్యం. ఇక మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధరల ఆధారంగా ఈ బాండ్ల రేట్లు, రాబడులుంటాయి. ఇన్వెస్టర్లకు పెట్టుబడులపై ఏటా 2.5 శాతం వడ్డీరేటు కూడా లభిస్తుంది. 6 నెలలకోసారి మదుపరి బ్యాంక్ ఖాతాలో జమవుతుంది. రిడెంప్షన్ తర్వాత కూడా ఖాతాలోనే తుది మొత్తాలు జమవుతాయి.

# కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు..



## 2020 తర్వాత తొలిసారి భారీగా పతనమైన నిఫ్టీ

భారత స్టాక్ మార్కెట్లు సోమవారం కుప్పకూలాయి. ప్రపంచ మార్కెట్‌లో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయి. ట్రంప్ ప్రతీకార సుంకాలపై చైనా సైతం పన్నులు ప్రకటించింది. ప్రపంచ వాణిజ్య యుద్ధం తప్పదనే సంకేతాల మధ్య భయాందోళనలు పెరిగాయి. దానికి తోడు అమెరికాలో మాంద్యం భయాలు ఎక్కువయ్యాయి. దాంతో పెట్టుబడిదారుల సెంటిమెంట్ దెబ్బతిన్నది. ఫలితంగా మార్కెట్‌లో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ మూడుశాతానికిపైగా నష్టపోయింది. సెన్సెక్స్. నిఫ్టీ దాదాపు పదినెలల కనిష్ఠానికి చేరాయి. నిఫ్టీలో లిస్టయిన కంపెనీల విలువ రూ.20లక్షల కోట్ల వరకు పతనమైంది. క్రితం సెషన్ (శుక్రవారం ముగింపు 75,364.69) తో పోలిస్తే సెన్సెక్స్ 71,449.94 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల దాకా పతనమైంది. కేవలం పది సెకన్లలోనే మార్కెట్‌లో రూ.18లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైంది. ఇంట్రాడేలో 73,403.99 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 71,425.01 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 2,226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇదే బాటలో కొనసాగింది. ప్రారంభంలోనే వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. చివరకు 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు పది నెలల తర్వాత కనిష్ఠానికి చేరుకున్నాయి. ముఖ్యంగా నిఫ్టీ 2020 మార్చి తర్వాత భారీగా పతనమైంది. మార్కెట్‌లో దాదాపు 559 షేర్లు పురోగమించగా, 3,372 షేర్లు కుప్పకూలాయి. నిఫ్టీ అత్యధికంగా ట్రెంట్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్ లాభపడింది. ఇక మార్కెట్‌లో మెటల్ ఇండెక్స్ 6.7 శాతం, రియల్టీ ఇండెక్స్ 5.6 శాతం, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, ఎనర్జీ, ఐటీ 2.5 నుంచి 4 శాతం తగ్గడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 3.4 శాతం నుంచి 4 శాతం చొప్పున తగ్గాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగాయి. 2008 తర్వాత ఆసియా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. మాంద్యం భయాలు మెటల్ కంపెనీల షేర్లు భారీగా నష్టాలను చవిచూశాయి.

## ఎస్బీఐ అమృత్ వృష్టి.. ఆకర్షణీయ వడ్డీతో ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఈ నెల 1 నుంచి తమ పాపులర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) పథకం అమృత్ కలశ్‌ను ఆపేసింది. అయితే మరో ప్రత్యేక ఎఫ్‌డీ అమృత్ వృష్టిని కొనసాగిస్తున్నది. ఇందులో డిపాజిట్‌దారులకు మరింత వడ్డీ ఆదాయం లభిస్తుండటం విశేషం. దీని కాలపరిమితి 444 రోజులు. రెగ్యులర్ ఇన్వెస్టర్లకు వార్షిక వడ్డీరేటు 7.25 శాతం వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్లకు మాత్రం 7.75 శాతం వడ్డీ వస్తుంది. ఇక 80 ఏండ్లు దాటినవారికైతే ఇది 7.85 శాతంగా ఉండటం గమనార్హం.

ప్యాట్రన్స్, వుయ్-కేర్

ఎస్బీఐ పరిచయం చేసిన కొత్త టర్మ్ డిపాజిట్ సదుపాయమే ఈ 'ప్యాట్రన్స్'. 80 ఏండ్లు, ఆపై వయసు కలిగినవారికే ఈ ప్రత్యేక ఎఫ్‌డీ అందుబాటులో ఉంటుంది. దీనిపై వార్షిక వడ్డీరేటు గరిష్ఠంగా 10 శాతం అందుకోవచ్చు. అలాగే 'వుయ్-కేర్' పేరిట 5-10 ఏండ్ల ఎఫ్‌డీలకు సీనియర్ సిటిజన్ల కోసం 7.50 శాతం వడ్డీనిస్తున్నది.



# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

### మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్



అమరావతి, ఏప్రిల్7(ఆర్ఎన్ఎ): మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

### సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి : రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

### కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు

### మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి

విజయవాడ : ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

# అధికారులే నిజమైన అంధులు... హైకోర్టు సీరియస్

హైదరాబాద్ : వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులపై హైకోర్టు సీరియస్ అయింది. అంధులను కోర్టుల చుట్టూ తిప్పుతు న్నారని మండిపడింది. వికలాంగులు బాధితులు కాదని, అధికారులే నిజమైన అంధులు అని జస్టిస్ భీమపాక నగేశ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పడంపై మండిపడ్డారు. కొందరు అధికారుల తీరు వల్ల అంధుల ఉద్యోగ జీవితం మసకబారుతోం దని అన్నారు. తమను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించారంటూ కొందరు అంధులు హైకోర్టును ఆశ్రయిం చారు. వేర్వేరు కారణాలతో తొలగించడంపై ఎనిమిదేళ్లుగా వారు న్యాయపోరాటం చేస్తున్నారు. వారంతా కోర్టుల చుట్టూ తిరగడానికి కారణమైన అధికారులపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యోగాల నుంచి తొలగించడంపై 2017లో అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఆ పిటిషన్‌ను హైకోర్టు విచారించి పైవ్యాఖ్యలు చేసింది. అధికారుల పనితీరు, నిర్లక్ష్యం కారణంగా తాము ఎంతో నష్టపోయామని వికలాంగులు ఆవేదన చెందారు. మరోవైపు రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా వారిని చిన్నచూపు చూస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నేతలు అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది దివ్యాంగులు అనేక సమస్యలతో అల్లాడిపోతూ దుర్భర జీవితాలు గడుపుతున్నా రని, తక్షణమే ప్రభుత్వం స్పందించి, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామ్ని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసి తక్షణమే అమ లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

అమరావతి : ఊరబండి ప్రభాకర్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం న్యాయవాదిని వెంటపెట్టుకుని మరీ రూరల్ డీఎస్పీ కార్యాలయానికి వచ్చారు ప్రభాకర్ రెడ్డి. కాగా.. ఈ కేసులో మరో ముగ్గరికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాలకృష్ణారెడ్డి సహా ప్రభాకర్ రెడ్డి, చైతన్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ప్రభాకర్ రెడ్డి.. న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. కాగా.. గత పదిరోజులకు పైగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ పోస్టింగ్‌లు పెట్టి పోలీసులకు సవాళ్లు విసురుతూ మరోవైపు పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. మధ్యాహ్నం హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్‌లపై విచారణ జరుగనుంది. దీంతో హైకోర్టులో ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫిబ్రవరి 16న కాకాణిపై కేసు నమోదు అయ్యింది. క్వార్ట్జ్ అక్రమాల కేసులో ఇప్పటికే మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ కాకాణి పరారీలో ఉన్నారు. కాగా.. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామమైన తోడేరుకు అతి సమీపంలో వరదాయపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగింది. 30 ఏళ్లుగా రుసుం మైన్స్... మైనింగ్స్ నడుపుతుండగా.. కాకిణి వారిని బెదిరించి, భయపెట్టి పారిపోయేలా చేయడంతో పాటు రుసుం మైన్స్‌ను హస్తగతం చేసుకున్నారు. దాంతో పాటు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కూడా పెద్ద ఎత్తున క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు సాగించారు. దాదాపు 61 వేల మెట్రిక్ టన్నులకు పైగా రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్‌ను తవ్వేసి చైనా వంటి దేశాలకు ఎగుమతులు చేశారు. నెల్లూరు అక్రమ మైనింగ్‌పై ఫిబ్రవరి 16న కాకిణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పలుమార్లు నోటీసులు ఇచ్చారు. కానీ కాకాణి మాత్రం పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో కాకాణి విషయంలో పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. కాకాణి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో కాకాణి కదలికలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఇప్పటికే కాకాణికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. కనీసం నోటీసులను కూడా తీసుకోని పరిస్థితి. నెల్లూరులోని కాకాణి ఇంటికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసులకు అతికించారు. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా మాజీ మంత్రి లేకపోవడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే మూడు సార్లు కూడా కాకాణి విచారణకు రాలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులు ఉన్నారు. వారిలో ఇద్దరు మాత్రమే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మరో ముగ్గరిని అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. కాకాణితో పాటు మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి

అమరావతి : గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్డులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

### వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన

హైదరాబాద్ : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

# బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

### వక్ఫ్ చట్టంలో ముస్లిమేతరులకు స్థానం సరికాదు
### ప్రజల మౌలిక వసతులు పట్టించుకోని ప్రభుత్వం
### సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్

కర్నూలు : దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ఏకపక్షమని అభిప్రాయపడ్డారు. ఇందులో ముస్లిమేతరులను సభ్యులగా చేయాలన్న నిర్ణయం సరికాదని అన్నారు. మార్పిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గఫూర్ కోరారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

# ఆర్టీసీ కలెక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

హైదరాబాద్ : ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.



# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.





# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు

టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.





# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.



# ధనుష్‌పై శివకార్తికేయ పైచేయి

కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలీడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది. ఇక విక్రమ్, శింబు, సూర్య, కార్తీ వంటి వాళ్ళు కూడా జయాపజయాలతో కుస్తీలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శివ కార్తికేయన్ మూవీ 'అమరన్' దీపావళి కానుకగా వచ్చి ఏకంగా రూ. 300 కోట్ల గ్రాస్‌ను వసులూ చేసింది. ఈ మూవీతో అతను ఓవర్ నైట్ బిగ్ స్టార్ గా మారిపోయాడు. ప్రస్తుతం శివ కార్తికేయన్ సుధా కొంగర దర్శకత్వంలో 'పరాశక్తి' మూవీ చేస్తున్నాడు. ఈ సినిమాకు అతను ఏకంగా రూ. 30 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. చిత్రం ఏమంటే... హాలీవుడ్ సినిమాల్లో సైతం నటించిన ధనుష్ కూడా ఇంత రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడం లేదట. ధనుష్ మొన్నటి వరకూ పది కోట్ల రూపాయలను మాత్రమే తీసుకునే వాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. హీరోగా, డైరెక్టర్‌గా ధనుష్‌కు మిశ్రమ స్పందనే లభిస్తోంది. అతని తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంతకోపమా' తెలుగులోనే కాదు తమిళంలోనూ ఆడలేదు. ధనుష్ హీరోగా నటించిన 'సార్' సినిమా మంచి విజయాన్ని సాధించింది. గత యేడాది ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్, రాయన్' చిత్రాలు విడుదలయ్యాయి. వాటికి మిశ్రమ స్పందనే లభించింది. దాంతో త్వరలో రాబోతున్న 'కుబేర' మీద ధనుష్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అలానే స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాలో ధనుష్ హీరోగానూ నటించాడు. అది అక్టోబర్ లో వస్తోంది. మరి ఈ రెండు సినిమాలు హిట్ అయ్యి ధనుష్ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి. సో... ఓవర్ ఆల్ గా చూసుకుంటే... ధనుష్ కంటే కూడా ఇవాళ విజయాలలోనూ, పారితోషికంలోనూ శివ కార్తికేయన్ దే పైచేయిగా ఉంది.

# ముంబాయిలో ఓదెల-2 హంగామా

నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్‌లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.

# ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్

## మరోసారి నెట్టింట ఫొటోలు చక్కర్లు

గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది.





Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com